

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , బుధవారం నవంబర్ 15, 2023 www.navatelangana.com

త్వరలోనే కాంగ్రెస్ నాయకులను జైలుకు పంపిస్తా

- అప్పుడు ఎట్లా ఉండే మేడ్చల్.. ఇప్పుడు ఎట్లా ఉంది..
- అభివృద్ధి చేశాం అందుకే ఓట్లు అడుగుతున్నాం
- కాంగ్రెస్‌వోళ్ళు ఓ దొంగల ముఠా,చెడ్డి గ్యాంగ్

వివరాలు 8 లో...

రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి

- రాజకీయ పార్టీల నాయకులతో సమన్వయ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు

వివరాలు 8 లో...

ఓటర్లను ఆకట్టుకునేలా..!

వినూత్నంగా నాయకుల ప్రచారం

- ట్రెండ్‌ను ఫాలో అవుతున్న అభ్యర్థులు
- పార్టీ సింబల్ గుర్తుండేలా ఆయా అభ్యర్థుల ప్రయత్నాలు
- వస్తువులపై పార్టీ గుర్తులు, నాయకుల బొమ్మలతో ప్రచారం













గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంది. అభ్యర్థుల నామినేషన్ల దాఖలు పూర్తయి.. వాటి పరిశీలన ప్రక్రియ కూడా పూర్తయింది. మరోవైపు పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న క్రమంలో అన్ని ప్రధాన పార్టీలు ప్రచారాలను వేగిరం చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా ఆయా పార్టీల అభ్యర్థులు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా పార్టీ సింబల్, అభ్యర్థి ఎవరూ అనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోయేలా తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ తరహా ప్రచారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం) అభ్యర్థులు ముందు వరుసలో ఉండగా బీజేపీ, ఇతర పార్టీల అభ్యర్థులు ఆశించిన స్థాయిలో లేరని తెలుస్తోంది.

8 లో...

అన్ని వర్గాలను ఆదుకున్న బీఆర్ఎస్

- సంపద పెంచి పేదలకు పంచడమే మా నినాదం
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-నాగోల్

అన్ని వర్గాలను, అన్ని రంగాలను, అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు .మంగళవారం నాగోల్ డివిజన్‌లోని దేవకీ కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ వివర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ ఎల్ .రమణ, పవర్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరు ప్రవీణ్ ,చేనేత కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయని, కరెంటు సమస్యలు అప్పుడెలా ఉండెనో ఇప్పుడు ఎలా ఉందో మీకంతా తెలుసునని నేడు చాలినంత కరెంటును ఇచ్చుకొని సాగు, తాగునీరు సమస్యలను తీర్చుకున్నామని పేర్కొన్నారు.మిషన్ భగీరథ కార్యక్రమాన్ని రూపకల్పన చేసుకుని పరిశుభ్రమైన తాగునీటిని అందిస్తున్నామని ప్రధానంగా నల్లగొండ జిల్లాలోని మునుగోడు తదితర ప్రాంతాల్లో పట్టిపీడిస్తున్న ఫ్లోరోసిస్ సమస్యను పరిష్కరించుకోగలిగామని తెలిపారు.జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ లను ఏర్పాటు చేసి ఎక్కడి వాళ్ళకక్కడే వైద్యం అందిస్తున్నామని, రాష్ట్రంలో 1000 గురుకుల పాఠశాలలను పెట్టి పేద బిడ్డలకు ఉచితంగా విద్యనందిస్తున్నామని అన్నారు.గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో తాము చేసింది ఆరున్నర సంవత్సరాలు మాత్రమే పని అని.. మమ్ములను 65 ఏండ్లు పాలించిన వారు అడుగుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ళు చేసి ఉంటే ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళం కాదని అన్నారు. కొత్త సీసాలో పాత సారా అనే విధంగా 2009లో 9 గంటల విద్యుత్తును అందించలేని కాంగ్రెస్ నాయకులు మళ్లీ వస్తున్నారని ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి అయ్యే ప్రభుత్వం మనకు ఎందుకన్నారు. దఢమైన నాయకత్వం, స్థిరమైన ప్రభుత్వం ఉండాలని కోరుకోవాలని మంత్రి సూచించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం సంపద పెంచి, పేదలకు పంచడమే నినాదంతో ముందుకు వెళ్తున్నామని ఇది చేతల మిగతా 12 లో

అగ్నిప్రమాద ఘటనపై విచారణ వేగవంతం

- మరోసారి సంఘటనా స్థలాన్ని పరిశీలించిన క్లూస్, ఫోరెన్సిక్ టీమ్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

బజార్ ఘాట్‌లో సోమవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. బజార్‌ఘాట్‌కు చెందిన వ్యాపారవేత్త రమేష్ జైశ్వాల్‌కు చెందిన బాలాజీ రెసిడెన్సీ (జీ ప్లెస్ ఫోర్) నాలుగు అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం జరిగి తొమ్మిది మంది మరణించిన విషయం తెలిసిందే. అక్రమంగా సెల్లార్‌లో కెమికల్స్ డ్రమ్స్ నిల్వఉంచడం, ఎలాంటి నిబంధనలూ పాటించకపోవడంతో ఈ ప్రమాదం జరగడానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సెల్లార్ నుంచి రగులుకున్న మంటలు అక్కడ అక్రమంగా ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన బెంజీన్ నైట్రేట్ ద్రావణానికి అంటుకోవడంతో చూస్తుండగానే దట్టమైన పొగతో నిమిషాల వ్యవధిలోనే మంటలు వ్యాపించాయి. నిప్పురవ్వతోనే మంటలు చెలరేగి, రసాయనాల కారణంగా భవనం మొత్తం మంటలు వ్యాపించినట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అపార్టుమెంట్ యజమాని రమేష్ జైశ్వాల్‌పై మూడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే సంఘటన తర్వాత ఆయన ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలుస్తోంది. ఆయన డిశ్చార్జ్ కాగానే మిగతా 7 లో

మరిన్ని పోరాటాలకు ఓటు వేసి గెలిపించండి

- ముషీరాబాద్‌లో డ్రయినేజీ సమస్యలు
- సీపీఐ(ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్
- ముషీరాబాద్ జోన్‌లో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు సేవ కార్యక్రమాలు చేయడానికి తనకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్ ప్రజలను కోరారు. మంగళవారం నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ జాంబవి నగర్, ఎంసీహెచ్ కాలనీ, గంగపుత్ర కాలనీ, భరత్ నగర్ ,అంబేద్కర్ నగర్ లోని పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి దశరథ్ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై, ఉద్యోగులు, కార్మికుల వేతనాలు, హక్కుల కోసం అనేక పోరాటాలు జరిపి విజయాలు సాధించిందని గుర్తు చేశారు. అలాగే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) మరిన్ని పోరాటాలు, సేవా కార్యక్రమాలు జరపడానికి మీరు వేసే ప్రతి ఓటు తోడ్పడుతుందని తెలిపారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రయినేజీ వ్యవస్థ కుప్పకూలిపోయి, మురుగునీటితో అనేక బస్తీలు, కాలనీలను వరద ముంచెత్తుతున్నదన్నారు. దాంతో ట్రాఫిక్ నిలిచిపోతున్నదని తెలిపారు. కరెంటు పోతున్నదన్నారు. ఇతర బలహీనమైన మౌలిక వసతులతో హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా ఎలా మారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారఅని తెలిపారు.కాబట్టి ముషీరాబాద్ మిగతా 2 లో

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వండి

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్ రెడ్డి

గోల్నాక డివిజన్‌లో ఎన్నికల ప్రచార పాదయాత్ర

నవతెలంగాణ-అంబర్‌పేట



త్యాగాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఆదరించి అధికారం ఇవ్వాలని అంబర్ పేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సి రోహిన్‌రెడ్డి కోరారు. మంగళవారం గోల్నాక డివిజన్ మహంకాళి టెంపుల్,సంఘం హోటల్ కమాన్ ఫర్ నగర్,సంజయ్ గాంధీ నగర్,టక్కి జైల్,హరాస్ పెంట,వడ్డెర బస్తీ తదితర ప్రాంతాల్లో ఇంటిం టికి తిరిగి రోహిన్‌రెడ్డి ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహి ంచారు. కాంగ్రెస్ ప్రకటి ంచిన మేనిఫెస్టో లోని 6 గ్యా రంటీల పథ కాల గురించి ప్రజలకు సవివ రంగా వివరించారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరా రు. బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మొ ద్దని సూచించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ యాదవ్,శంభుల శ్రీకాంత్ గౌడ్, మోత రోహిత్,నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో ప్రజల నుంచి విశేష స్పందన

ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలో పాద యాత్ర నిర్వహిస్తుంటే ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభిస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని బోలక్‌పూర్ డివిజన్ లో మల్లన్న టెంపుల్ ఎస్కే పాయింట్ బడి మసీద్, అంజుమన్ స్కూల్, మహాత్మా నగర్ తదితర బస్తీల్లో కార్యకర్తలు నాయకులతో కలిసి పాద యాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముషీరాబాద్ నియోజకవర్గం లో ఇతర పారీ ్టలకు అసలు స్థానమే లేదని, ఎటు చూసినా ప్ర జలు బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతు న్నారని తెలిపారు. అర్హులకు ప్రతి ఒక్కరికి సం క్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీ ఆర్‌ను గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తు మూడ ోసారి ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అఖండ మెజారిటీతో గెలిచి ముషీరాబాద్ లో మరోసారి బీఆర్ఎస్ జండా ఎగరవేస్తా మని తెలిపారు. ఈ కార్య క్రమంలో బోలక్‌పూర్ డివిజన్ కార్పొరేటర్ గౌసుద్దీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, మహమ్మద్ అలీ, ముచ్చకుర్తి ప్రభాకర్, బీఆర్ఎస్ సీనియర్ ముస్లిం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బీఆర్ఎస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



నాంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తు కు ఓటు వేసి గెలిపిం చాలని ఓటర్లను కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తను గెలిపిస్తే నాంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రదీప్ అగర్వాల్, కంటెస్టెంట్ కార్పొరేటర్ సిహెచ్ ప్రియాంక గౌడ్, రెడ్డి హిల్స్ మహిళ అధ్యక్షురాలు ఏ అనిత, అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్ అలీ, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు , కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు హామీ ఇచ్చిన పార్టీకే మా మద్దతు



వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చిన పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటి ప్రకటించిం ది.ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ అధ్యక్షులు సాధు సత్యనాథ్, మహిళా కన్వీనర్ డాక్టర్ రాధా మ్యాథ్యూస్, ప్రతినిధులు డాక్టర్ సుక్కా డానియేల్, బిషప్ ఆనంద్ కుమార్ తదిత రులు మాట్లాడుతూ క్రైస్తవులు, నన్స్, పాస్టర్లపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, అరెస్టులు, చర్చిల కూల్చివేతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, మణిపూర్ గాజాలో మహిళలు, పిల్ల లపై పాశవిక దాడులు, ఊచకోతలు జరుగుతున్నాయని వారు ఆం దోళన వ్యక్తం చేశారు. క్రైస్త వుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, రాజకీయాల్లో ఏలాంటి పదవు లు లేవని, రాజకీయ పార్టీలు కేవలం ఓటర్లుగానే వాడుకుని వదిలివేస్తున్నాయని, సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని వారు ఆరోపించారు.ఈ సమావేశంలో యూనిటి ప్రతి నిధులు సాలోమెన్, కన్నా డానియేల్, సురేష్, సునీల్, సుధాకర్, రవికిరణ్ పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని కవాడీగూడ డివిజన్ దోమలగూడ, అంబేద్కర్‌నగర్, రోజ్‌కాలనీ, భాను కాలనీ హుడా బాగ్, బాదాం గల్లి, గగన్ మహల్ గల్లి బృందావన నగర్, మైసమ్మ బండ, జ్యోతి నగర్ తదితర బస్తీల్లో నాయకులు కార్య కర్తలతో కలిసి అంజన్‌కుమార్ యాదవ్ పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ పాదయాత్రలో ఎటు చూసినా గతంలో తాను చేసిన అభివృద్ధి కనిపి స్తుంద న్నారు. కొత్తగా బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని తెలిపారు. రాబోయే కాంగ్రెస్ ప్రభు త్వంలో అవినీతి రహిత పాలన అందిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్, టిల్లు యాదవ్, కల్పనా యాదవ్, కవాడి గూడ డివిజన్ అధ్యక్షులు భాస్కర్, మారిశెట్టి నర్సింగ్, అంజి యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

వ్యాయామంతో డయాబెటిస్‌ను నియంత్రించొచ్చు

ఆచార్య డా. అశ్ఫఖ్ హసన్, డా.సరస్వతిలు

నవతెలంగాణ-ముషీరాబాద్



సమతుల ఆహారం, శారీక శ్రమ, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా డయా బెటిస్‌ను నియంత్రించవచ్చునని ఆచార్య డా.అశ్ఫఖ్‌హసన్, డా.సరస్వతిలు సూచిం చా రు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్క రించుకొని మంగళవారం ముషీరాబాద్ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సైక్లోథాన్ అవగాహన కార్య క్రమం, పేషెంట్ కేర్ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ముఖ్య అతిథు లుగా వారు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఇంట్లోనూ డయా బెటిస్ పేషెంట్లు ఉండటం ఆందోళన కలిగిస్తు ందని, నియంత్రణ కోసం విధిగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పుల తోపాటు వ్యా యామం, యోగాను తప్పనిసరిగా అలవర్చు కోవాలన్నారు. చురుకుగా ఉండేందుకు, బరువు తగ్గేందుకు నడక ఎంతో దోహదపడుతుం దన్నా రు. ఈ సందర్భంగా మధుమేహం వల్ల కలిగే అనార్థాలు, నియంత్రణ విధానాల పట్ల అవగా హన కల్పించారు. మధుమేహగ్రస్తులు శారీరక వ్యాయంతోపాటు విధిగా వైద్యుల సూచనలు, సలహాలను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని సూచించారు. ఈ సం దర్భంగా వారిని కేర్ ఆస్పత్రి యాజమాన్యం శాలు వాలతో ఘ నంగా సత్కరిం చింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా కేర్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ముషీరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా సైక్లోథాన్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముషీరాబాద్ కేర్ ఆస్పత్రి సీనియర్ కార్డియాల జిస్టు డా.జె. సూర్యప్రకాష్ జెండా ఊపి సైక్లో థాన్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు కె.ఎన్. మొయినుద్దీన్, డా. ఇమ్రాన్ఖాన్, డా.సయ్యద్ అబ్దుల్ అలీం, డా.శ్రీలత, ముషీరాబాద్ కేర్ ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.అబ్దుల్ నఫీ, ఆస్పత్రి వైద్యసిబ్బంది రాజేందర్, సతీష్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

పేరిణి నృత్యం వర్క్‌షాప్ ప్రారంభం

-తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



పేరిణి నృత్యాన్ని ప్రోత్సహిస్తు న్నామని తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. మంగళవారం రామ్‌కోఠిలోని శ్రీత్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్య కళా శాలలో పేరిణి డాన్స్‌వర్క్‌షాప్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడు తూ.. తొమ్మిది రోజులపాటు ఈ కళ ప్రదర్శనలు ఉంటా యన్నారు. పేరిణి నృత్యాన్ని ప్రోత్సహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పేరుని డాన్స్ అసిస్టెంట్ లెక్చరర్ సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ ముతాలిక్ మాట్లాడుతూ ఈ అవకా శాన్ని పేరిణి కళాకారులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ముస్లింలకు సంక్షేమ పథకాలు శూన్యం : బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ :

తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లి ంలకు సంక్షేమ పథకాలు శూన్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండిరమేష్ అన్నారు. మంగళవారం ఆయన అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీనగర్ లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణుతో కలిసి ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ఇక్కడ ఇంటింటా ముస్లిం సోదరులు వారి వారి సమస్యలు వివరించారు అనంతరం అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వలేదని, అలాగే రేషన్ కార్డు లు ఇవ్వలేదు అని ఒక్క పథకం అయినా 100శాతం అమలు చేశావా అని ప్రశ్నించారు. మీ మోసపూరితమైన, నక్క జిత్తుల ఆలోచనలు తెలంగాణ ప్రజలు పసిగట్టారన్నారు. హస్తం మా నేస్తం అంటూ నినాదాలతో బస్తీ వాసు లు ఏకమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ నర్సింహ యాదవ్,విఠల్ రెడ్డి, వాహిద్, యూత్ ప్రెసి డెంట్ పల్లపు వేణు మహిళా అధ్యక్షురాలు భారతమ్మ చోటే మోహిస్,మున్నాఆసోద్దీన్, జీయర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | నవంబర్ 15 2023 | www.navatelangana.com

రేపటి నుంచి దూరవిద్యలో ప్రత్యేక ప్రవేశాలు : డీఈవో రోహిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రేపటి నుంచి టెన్త్, ఇంటర్ దూర విద్యలో ప్రత్యేకంగా ప్రవేశాల ప్రక్రియను నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి, కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ తరగతుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఈనెల 16 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక ప్రవేశాల షెడ్యూల్‌ను ప్రకటించినట్టు వారు తెలిపారు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ గానీ, జిల్లా డీఈవో కార్యాలయ సమీపంలో ఉన్న దూర విద్యా కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకే రైల్వే కార్మికుల మద్దతు

- సికింద్రాబాద్‌లోని రైల్వే మజ్దూర్ యునియన్ కేంద్ర కార్యాలయంలో నేతలతో సమావేశం



నవతెలంగాణ-ఓయూ

డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల పద్మారావు గౌడ్ మంగళవారం సికింద్రాబాద్ లోని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యునియన్ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. యునియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, జాతీయ రైల్వే కార్మికుల ఫెడరేషన్ నేత సీ.హెచ్. శంకర్ రావుతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యునియన్ కేంద్ర కమిటీ నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీగుల్ల పద్మారావు గౌడ్ మాట్లాడుతూ రైల్వే కార్మికులకు అనుకూలంగా తమ విధానాలు ఉన్నందున ఎన్నికల్లో తమకే మద్దతు తెలపాలని విజ్ఞప్తి మేరకు రైల్వే సిబ్బంది సమస్యల పట్ల తమకు సంపూర్ణ అవగాహనా ఉందని, సికింద్రాబాద్‌లో రైల్వే సిబ్బందికి తామే అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో తమకే మద్దతు తెలపాలన్న పద్మారావు గౌడ్ అభ్యర్థనకు కార్మిక సంఘం నేత శంకర్ రావు తో పాటు నేతలు సానుకూలంగా స్పందించారు.

ఇచ్చిన హామీల కంటే ఇవ్వని హామీలే ఎక్కువ చేశాం

- ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఇవ్వని హామీలను ఎక్కువశాతం నెరవేర్చామని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రజలను కోరారు. సోమ వారం ఖైరతాబాద్ డివిజన్ ఐమాక్స్ థియేటర్ ఎదురుగా ఉన్న డబల్ బెడ్ రూం, మహాభారత్ నగర్, గాంధీనగర్, న్యూ సిబిబి ఓల్డ్, శ్రీనివాస్ నగర్లలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఒకపెద్దఆవిడ ఎమ్మెల్యే దా నంతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమ య్యాయనీ ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల కంటే ఇవ్వని హామీలే ఎక్కువ చేశామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో చిల్డ్రన్స్ డే వేడుకలు



- పిల్లలకు గిఫ్టులు అందజేసిన డాక్టర్లు

నవతెలంగాణ-బేగంపేట్

చిన్నారుల ఆరోగ్యం పట్లతల్లి దండ్రులు జాగ్రత్తగా ఉండా లని ఆస్పత్రి చీఫ్ కన్సల్టెంట్ గైనకా లజిస్ట్ డాక్టర్ ఎ.భవాణి, పీడి యాట్రిక్ ఆర్థోపెడీషియన్ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం చిల్డ్రన్స్ డే సందర్భంగా మంగళవారం కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో చిన్నారులకు బహుమతులు అందజేశారు. మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో పీడి యాట్రిక్ సేవలు అన్ని వేకలా అందుబాటులో ఉన్నాయని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి చీఫ్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎ.భవాణి, పీడియా ట్రిక్ ఆర్థో పెడీషియన్ డాక్టర్ విద్యా సాగర్, పీడియాట్రీషన్ డాక్టర్ శాలిని, గైనకాలజిస్ట్ డాక్టర్ రీనాతో పాటుకిమ్స్‌సన్‌షైన్‌ఆస్పత్రిఆర్‌సీఓఓ డాక్టర్ సౌరబ్ గుప్తాలు చిన్నారులకు గిఫ్టులు అందజేశారు.

ఓటు వేసి గెలిపించండి

(మొదటి పేజి తరువాయి)



నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచించి ఒక మంచి నిర్ణయం తీసుకొని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు పద్మ. అజయ్ బాబు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ్ జ్యోతి. సీపీఐ(ఎం) నాయకులు అరవ పల్లి శ్రీరాములు, ఆంజనేయులు, మహే ష్ ,రాఘవేంద్ర, రజియా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాలతోనే రాష్ట్రాభివృద్ధి

- మంత్రి తలసాని శ్రీనివాస్



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం రాత్రి బేగంపేట డివిజన్‌లోని పీజీ రోడ్డులో గల సిల్వర్ జూబ్లీ అపార్టుమెంటు వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ దివాలీ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో జరిగాయని, ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆదర్శ రాష్ట్రంగా నిలిపారని, విజన్ కలిగిన నాయకుడే ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల సాధ్యమైం దని చెప్పారు. 24 గంటలు విద్యుత్ సరఫరా, వృద్ధులు, వికలాంగులకు ప్రతినెల పెన్షన్, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ క్రింద పేదింటి ఆడపడుచుల పెండ్లికి లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కృషితో హైదరాబాద్ నగరంలో ఫ్లై ఓవర్ ల నిర్మాణం, అండర్ పాస్‌ల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దేశంలోని ప్రధాన నగరాలలో హైదరాబాద్ నగరం ఒకటిగా నిలిచిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రోడ్లను అభివృద్ధి చేశా మని, డ్రయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి ఎక్కడ లీకేజీలు లేకు ండా చేశామని, పలు కాలనీలలోని అవసరం మేరకు కొత్తరోడ్లు వేశామని, కొన్నింటికి మరమ్మతులు చూశామన్నారు. మరింత అభివృద్ధి కోసం ఈ నెల 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. ఈ సమావేశంలో బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, సిల్వర్ జూబ్లీ అపార్టుమెంట్ అధ్యక్షుడు బర్కత్ గిలానీ, అమీన్ దత్త, కరీం ఆజానీ, నూర్ మహ్మద్ గిలానీ, జలాల్ కోటా డియా ఫీదా బాయి, ప్రవీణ్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

అనంతరం పీజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో రోచా బాయ్, సంజయ్, నవీన్ షా, ప్రమోద్, చాబ్రియా తదితరులు పాల్గొన్నారు.

వంధ్యత్వ సమస్యను అధిగమించండి

- ఒయాసిస్ ఫెర్టిలిటీ డాక్టర్ కీర్తన


నవతెలంగాణ-బంజారాహిల్స్

వంధ్యత్వ సమస్యను జంటలు అధిగమించాల్సిన అవసరం ఉందని ఒయాసిస్ ఫెర్టిలిటీ, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వి.కీర్తన తెలిపారు. టోలిచౌకిలో గల ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చిన తల్లులందరినీ మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో 28 మిలియన్లకు పైగా జంటలు వంధ్యత్వ సమస్యను కలిగి ఉన్నారని, వీరిలో మూడు శాతం మంది మాత్రమే సం తానోత్పత్తి సహాయాన్ని తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భయాల నుంచి బయటపడాలన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి సంతా నోత్పత్తి నిపుణుల సహాయం తీసుకోవాలన్నారు. అవగాహన అత్యంత ఆవశ్యకమన్నారు. అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది దంపతులకు టెక్నాలజీపై అవగాహన లేదని దీంతో చాలా మంది నిరాశగా జీవితాన్ని గడిపే పరిస్థితి ఇంకా ఉండటం ఎంతో బాధాకరమైన విషయమని పీజీటీ (ప్రీ-ఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్) అనేది ఒక అధునాతన సాంకేతికత అన్నారు. ఇది ఐవీఎఫ్‌లో గర్భస్రావం ప్రమాదాన్ని తగ్గిస్తుందనీ మేము ఎస్ఈటీ (సింగిల్ ఎంబ్రియో ట్రాన్స్ ఫర్) చేస్తామన్నారు.దీనిలో ఒక పిండం మాత్రమే స్త్రీ గర్భాశయంలోకి బదిలీ చేయను న్నట్లు తెలిపన ఆమె తద్వారా బహుళ గర్భాలు తగ్గుతాయని వివరించారు. ఏ జంటైనా ఒక సంవత్సరం తర్వాత గర్భం దాల్చకపోతే సంతానోత్పత్తి నిపుణుడిని సంప్రదించడం చాలా ముఖ్యమని తెలిపారు.



r V Keerthana (7th from Left). Fertility Specialist. Oasis Fertility. Tolichowki. is seen flanked by m

మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది : లాస్య నందిత



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ధీమా వ్యక్తం చేశారు. ఇతర పార్టీల మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెం దిన పలు వర్గాల జనం దివం గత ఎమ్మెల్యే సాయన్న నివాసానికి తరలి వచ్చారు. లాస్యనందితతో భేటీ అయ్యారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు మైనార్టీలు, ఆమెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ వెంటే ఉంటామంటూ నినదించారు. ఈ ఆత్మీయ భేటీలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ నేతలు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళానేతలు,పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కళాకారులు పాల్గొన్నారు.

బాపూజీనగర్‌లో శ్రీగణేష్ ప్రచారం



నవతెలంగాణ-కంటోన్మెంట్

న్యూబోయిన్‌పల్లి మహాత్మానగర్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శ్రీగణేష్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంటు బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ భానుక నర్మదా మల్లికార్జున్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్‌లతో కలిసిఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలిసిన వాడినని, ఒక అవకాశం కల్పిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేస్తానన్నారు. అసెంబ్లీలో కొట్లాడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకుని ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | నవంబర్ 15 2023 | www.navatelangana.com

ఘనంగా క్రాంతివీర్ లహూజీ సాల్వే జయంతి



నవతెలంగాణ-ఓయూ

మాదిగ యుద్ధ వీరుడు క్రాంతివీర్ లహూజీ సాల్వే జయంతి వేడుకలు బుధవారం ఎంర్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంర్పీఎస్ సికింద్రాబాద్ ఇన్‌ఛార్జి డప్పు మల్లికార్జున్ మాదిగ అధ్యక్షత వహించగా, ఎంఆర్పీఎస్ జాతీయ నాయ కులు మున్నూరు కాపు సూరి మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలో కనుమరుగు చేయబడ్డ యోధుడు, మహానుభావులకే గురువు,అసలు సిసలైన జంభుద్వీప వారసుడు ప్రజలచే క్రాంతివీర్‌గా పిలువబడిన క్రాంతివీర్ లహుజీ వస్తాద్ సాల్వే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యంఆర్పీఎస్ ముషీరా బాద్ ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ, యంఆర్పిఎస్ అడ్డగుట్ట ఇన్‌చార్జి బాలుగుల మహేష్ మాదిగ, నాయకులు విక్కీ, జంగిలిజగన్, పేర్లబాబు మాదిగ, రమేష్ మాదిగ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- మంత్రి తలసాని శ్రీనివాస్



నవతెలంగాణ-బేగంపేట్

గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తిరిగి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. మంగళవారం బేగంపేట డివిజన్‌లోని దేవిడి, తబేలా, వికార్ నగర్, భగవంతాపూర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అడుగడుగునా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంత్రికి నుదుటన కుంకుమ తిలకం దిద్ది మంగళ హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 కు ముందు ఇక్కడి నుండి గెలిచిన వారు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలను విస్మరించారని, కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే వారని, ఎన్నికల అనంతరం అందుబాటులో ఉండేవారు కాదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. బేగంపేట డివిజన్‌లో కూడా రోడ్ల అభివృద్ధి, డ్రయినేజీ వ్యవస్థ అభివృద్ధి, త్రాగునీటి పైప్ లైన్ ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేసినట్లు గుర్తు చేశారు. మంత్రి వెంట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రెటరీ ఆరీఫ్, నాయకులు నరేందర్ రావు, శేఖర్, అఖిల్, మోహి నోద్దీన్, జావీద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్ధ సేవకులకు మా మద్దతు

- కామ్రేడ్ జస్టిస్ చంద్రకుమార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిస్వార్ధ సేవకులకు మా పూర్తి మద్దతు ఉంటుందని సీపీఐ కామ్రేడ్ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయ రెడ్డిని సీపీఐ ఆధ్వ ర్యంలో కలిసి అనంతరం సన్మానించారు. మంగళవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమా యత్ నగర్ డివిజన్‌లో సీపీఐ పార్టీ ఆఫీసులో కామ్రేడ్ జస్టిస్ చంద్రకుమార్, కామ్రేడ్ కృష్ణ ప్రసా ద్‌తో పాటు ఇతర కామ్రేడ్లు సీపీఐ బలపరిచిన పి.విజయరెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ తరపున వారికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

సిక్కు సోదరులను కలిసిన అజారుద్దీన్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

గురురాందాస్ పుట్టినరోజు సందర్భంగా యూసుఫ్‌గూడా చెక్‌పోస్ట్ రహమత్ నగర్ గురుద్వార్ వద్ద సిక్కు సోదరులను మహమ్మద్ అజారుద్దీన్ కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ సిక్కు సోదరులను వారి యాగాలను గుర్తి చేసుకొని అభినందించారు.

కాంగ్రెస్‌ను ప్రజలే గెలిపిస్తారు



- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి
- అదం సంతోష్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్‌మండిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయన్ని మంగళవారం ఆదం సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతాఫల్‌మండిలో డివిజన్‌లోని జోషి కాంపౌండ్, రామాలయం, మేడిబావి, బూత్ బంగ్లా ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడు తున్నారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజక వర్గంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని, దళితబందు పథకం విఫలం అయ్యిందని, నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమయిన లబ్ధిదారులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల సుడిగుండంలో ఉన్న సికింద్రాబాద్ ను సమస్యలు లేని సికింద్రాబాద్ గ తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించి సేవ చేసుకునే భాగ్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నగులోరు కృష్ణ కుమార్ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, అనిల్, శిల్పా చారీ, కొండల్ వెంకటేశ్వర రావు,అభిషేక్, అడ్వకెట్ శ్రీనివాస్, కిషోర్ యాదవ్, రవి, కరీం, వహిదుద్దిన్, రాజు సాగర్, పాల్గొన్నారు.

కోటా నీలిమ ఇంటింటికి పాదయాత్ర

నవతెలంగాణ-బేగంపేట్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బ్రాహ్మణవాడి ప్రాంతంలోని అన్ని సమస్యలను పరిష్క రిస్తామని సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. బ్రాహ్మణవాడిలో వరదలు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ స్థానికులకు అండగా నిలిచిందని ప్రకటించారు. బేగంపేట్ డివిజన్లోని బ్రాహ్మణవాడిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ బ్రాహ్మణవాడి నాలా సమస్య ఎన్ని సం వత్సరాలు అయినా ఎందుకు పరిష్కారం రాలేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బస్తీ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న నాయకులను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కచ్చితంగా చేరుతాయని ప్రకటించారు.

యూనివర్సిటీల సమస్యలపై డిక్లరేషన్ చెయ్యాలి

- తెలంగాణ యూనివర్సిటీల జేఏసీ చైర్మెన్ సీమర్ల విజేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

యూనివర్సిటీలతరపు నుంచియూని వర్సిటీలో పనిచేస్తున్న ఉద్యోగుల గురించి విద్యార్థులకు ఉన్నత విద్య అందించడానికి అన్ని రాజకీయ పార్టీలు తమ సమస్యలను తమ తమ రాజకీయ మానిఫెస్టోలో చేర్చాలని అభ్యర్థిస్తున్నామని తెలంగాణ యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ సీమర్ల విజేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట అయిన పోస్టర్స్ విడుదల చేశారు. వారు మాట్లాడుతూ యూనివర్సిటీలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ఉచిత వసతి కల్పించాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులన్నింటినీ రెగ్యుల ర్ కోర్సులుగా మార్చాలని, యూ నివర్సిటీలో రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పని చేస్తు న్న కాంట్రాక్టు ప్రొఫెసర్లను ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. యూనివర్సి టీలలో పని చేస్తు న్న పర్మినెంట్ ప్రొఫెసర్లకి ఉద్యోగు లకు పాత పెంక్షన్ స్కీ ములను అమ లు చేయా లని కోరారు. యూనివర్సి టీలలో పనిచేస్తున్న రెగ్యు లర్ కాం ట్రాక్టు ప్రొఫెసర్లకి, ఉద్యోగులకు హెల్త్ కార్డులను ఇవ్వాలని సూ చించారు. యూనివ ర్సిటీలలో పని చేస్తున్న పర్మినెంట్ ప్రొఫెసర్లకి 7వ సవరణ పే స్కేల్ బకాయిలను చెల్లించాలి, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్స్ పెంచాలని తెలంగాణ యూ నివ ర్సిటీల జేఏసీ సీమర్ల విజేందర్ రెడ్డి కోరా రు. కార్యక్రమంలో ఎ.అశో క్, రామ లింగయ్య, విద్యార్థులు, ఎండ్.ఖాన్, ఓంకార్, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమ అభివృద్ధి, కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుంది : డాక్టర్ కోటా నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్



మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటానీలిమ అన్నారు. సనత్ నగర్ డివిజన్లో కాంగ్రె స్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నిలిమ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ ఇప్పటికీ అంతర్గత రోడ్లు డ్రయినేజీ ఎందుకు అధ్వానంగా ఉన్నాయని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఇస్తుందని తెలిపారు. ప్రతి గ్యారెంటీ మహిళా అభివృద్ధి మహిళా కేంద్రంగానే ఇస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని స్పష్టం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయి : శంభీపూర్ రాజు



నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువైయ్యాని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు , ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి బృందావన్ కాల నీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బోనగిరి సురేష్ యాదవ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ బృందాన్ని కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీని నమ్ముకుని బీఆర్ఎస్ పార్టీలో చేరిన సురేష్ యాదవ్‌కు అండగా ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపునకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మెన్ సూర్యనారాయణరెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, ఇన్‌చార్జి నరసింహ యాదవ్, మెహర్ బాబు, రాములు, మల్లేష్ యాదవ్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరికలు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు పలువురు మంత్రి కేటీఆర్ సమక్షంలో, ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు, ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ అన్వర్, బీజేపీ సెక్రెటరీ దేవేందర్, అర్బుత్, నియామత్ ఫరీద్ చేరారు. ఫతేనగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ ఇబ్రహీంతో పాటు మరో 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ మంత్రి కేటీఆర్ కండువా కప్పి స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అభివృద్ధికి ఆకర్షితులమై చేరినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలోని రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుని అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి



▸ **ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్ కోరారు. మంగళవారం 133 మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని కౌకూర్, రెడ్డి బస్తీ మల్లారెడ్డి బస్తీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ప్రజలు అభివృద్ధిని గుర్తించి బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కన్నారావు, రమేష్, ఉదయ్ గౌడ్, తిరుపతి రెడ్డి, బెల్లంపల్లి సత్తెన్న, రమేష్ చారి, శ్రవణ్, రాజు యాదవ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, పవన్ కుమార్, డప్పు రాజు, సత్యనారాయణ, మల్లేష్ యాదవ్, బుజ్జి, నామ్ దాస్, సతీష్, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తా..

▸ **జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి



వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య లు పరిష్కరిస్తానని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ తెలిపారు. మంగళవారం కూకట్‌పల్లిలోని మూసాపేట్ డివిజన్ గూడ్స్‌షెడ్ రోడ్డులో పాదయాత్రను ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా హనుమాన్ టెంపుల్ లో పూజలు నిర్వహించారు. అనంతరం రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుంచి ఆయా బస్తీల నుంచి హనుమాన్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. గెలుపే లక్ష్యంగా బీజేపీ, జనసేన కార్యకర్తలు, మూసాపేట్ డివిజన్ ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఇంటింటికీ ప్రచారం చేస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాధవరం కాంతారావు, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, శ్రీకర్ రావు, మనోహర్, ఎ.సూర్యరావు, గంగాధర్ గౌడ్, యంజాల పద్మయ్య, శైలేష్, కిషోర్, నాగేంద్ర, శంకర్, మండలి దయాకర్, రాజేష్, మహేష్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాధవరం కృష్ణారావును గెలిపించాలి

▸ **కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ**

నవతెలంగాణ - కూకట్‌పల్లి



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలకు కారు గుర్తుకు ఓటేసి మారోసారి గెలిపించాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. మంగళవారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఎస్సీసెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి..మందాడి శ్రీనివాసరావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా వసంత్ నగర్‌లోని ప్రతి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. 6వ ఫేజ్‌లో మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మీ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ..అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, నారాయణరాజు, కట్టా నరసింగరావు, రాజేష్, సాయి శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు తదితరులున్నారు.

ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-బాలానగర్



బీఆర్ఎస్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు విజయాన్ని కాంక్షిస్తూ ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఆధ్వ ర్యంలో మంగళవారం ము మ్మర ప్రచారం నిర్వహించా రు. జవహర్ నగర్‌లో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఫతేనగర్ అధ్యక్షుడు భిక్షపతి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, తిరుపతి, రాము, కీర్తి, బస్వరాజు, రాము ముదిరాజ్, అనిల్, ఎం.వెంకటేష్, శ్రీను, కీర్తి ముదిరాజ్, చంద్రకళ, శ్యామల,రాధిక, పద్మ, మధుదాస్, మల్లేష్, వెంకటేష్, శివ కుమార్, యాధి, సత్యనారాయణ, నగేష్, మల్లేష్, అన్వర్, పురుషోత్తం, టీ .రవీందర్ గౌడ్, శిల్పా గౌడ్, బాలమణి, కృష్ణ కుమారి, కమలమ్మ, వరలక్ష్మి, లక్ష్మి, రహీమా, ఉమావతీ గౌడ్, బలిజ ఉమ, జ్యోతి గౌడ్, ఫతేనగర్ డివిజన్ కో- ఆర్డినేటర్ సురేందర్ నాయుడు, సందీప్ ఉన్నారు.

కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మూడోసారి గెలిపించాలని ఓల్డ్ బోయిన్‌పల్లిలో 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఆనంద్ కాలనీ, తిరుమల కాలనీ, కళింగ ఎంక్లేవ్, ఆర్ ఆర్ నగర్ రోడ్డు 1-9, హెచ్‌ఏఎల్ కాలనీలలోని ప్రతి ఇంటికీ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ్, జంగయ్య, బల్వంత్ రెడ్డి, నర్సింగ్ రావు, తిరుపతి, ఉదయ్ యాదవ్, సయ్యద్ ఎజాజ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ భాయ్, జనరల్ సెక్రెటరీ హరినాథ్, మల్లేష్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, లలితా రాజేశ్వరి, బుర్రి యాదగిరి తదితరులున్నారు.

అరెకపూడి గాంధీకే మున్నూరు కాపు సంఘం మద్దతు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ కి మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవగా తీర్మానించారు. తీర్మాన పత్రాన్ని మాజీ కార్పొరేటర్ మాధవర రంగరావుతో కలిసి వివేకానంద నగర్‌లోని అరెకపూడి గాంధీ నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు మాట్లాడుతూ , రాబోయే ఎన్నికల్లో తమ పూర్తి స్థాయి మద్దతు అరికేపూడి గాంధీకే ఉంటుందన్నారు. అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని చెప్పారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేవిధంగా కృషి చేశారని పేర్కొన్నారు. గాంధీ మాట్లాడుతూ.. కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9వేల కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తున్న కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్, చంద్రకాంత్ రావు ,చంద్రారెడ్డి, కార్తీక్ రావు, మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు రక్ష



▸ **బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు శ్రీ రామ రక్ష అని ఆ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి నివాసంలో జరిగిన మహిళా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తనను గెలిపిస్తే అల్వాల్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఢిల్లీ పరమేష్, నిర్మలారెడ్డి, విద్య, మహిళలు ఉన్నారు.

'కాంగ్రెస్ మాయమాటలు నమ్మకండి'

నవతెలంగాణ -నేరేడ్‌మెట్



కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మకండని నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని యాప్రాల్ ముత్తుస్వామి లేన్, కల్వరి లేన్, భూపేష్ నగర్, శాంతి నగర్, కిందబస్తీ లలో ఇంటి ఇంటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు బూటకమని పేర్కొన్నారు.మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

భర్త గెలుపు కోసం భార్య ప్రచారం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు కోసం ఆయన భార్య మర్రి మమతారెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్‌కిషోర్‌తో కలిసి డివిజన్ పరిధిలోని వెంకటసాయి నగర్, వెంకటేశ్వర నగర్ కాలనీల లో ప్రచారం చేశారు. గడప గడపకు తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కిషోర్‌గౌడ్, మధుకర్, సంతోష్, కాలనీ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, శివయ్య, నాగేశ్వరరావు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసే బీఆర్ఎస్‌కు పుట్టగతులుండవు



▸ **బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్‌కు వచ్చే రోజుల్లో పుట్టగతులుండబోవని కుత్బుల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చింతల్ డివిజన్ పరిధిలోని శివానగర్, శ్రీ సాయి కాలనీ, రంగానగర్, సాగర్ రెసిడెన్సి అపార్ట్‌మెంట్స్, సిరీ టవర్స్‌లో బీజేపీ రాష్ట్ర నాయకులు రాజా కొట్టే సదానంద్, బీజేపీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో మోసం చేస్తూ కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు, ద్వితీయ శ్రేణి నాయకులు అందిన కాడికి దండుకొని పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెందారని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ కోటపై బీజేపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం భగత్ సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కూన సమక్షంలో బీజేపీలో చేరారు.

మేదర కులస్తుల అభ్యున్నతికి బీఆర్ఎస్ కృషి



▸ **ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద**

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మేదర కులస్తుల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద అన్నారు. మంగళవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మేదరి సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ బంధు ద్వారా లక్ష రూపాయల రుణాన్ని అందిస్తూ మేదర కులస్తుల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. మరో మారు భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో మేదర సంఘం అధ్యక్షులు ముకుందం, ప్రధాన కార్యదర్శి ప్యారసాని హనుమంత్, కోశాధికారి ఎం.గంగాధర్, సంఘం సభ్యులు కే. వీరేష్, రాజేందర్, శివ శంకర్, దుర్గేష్ ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, బీసీబంధు, మైనార్టీ బంధు, ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు అందించడంలో విఫలం అయినందుకు ఆకుల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో, దుండిగల్ గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు 400 మంది కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, కె.పి. విశాల్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అని వర్గాల వారికి న్యాయం చేస్తుందన్నారు. పేదలకు కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రవేశ పెట్టిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ గృహ కల్పతో పేదవారికి నీడనందించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. కొలను హనుమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సభా అధ్యక్షులు లద్ది పీర్ల నర్సింగరావుగౌడ్, ఎల్. భిక్షపతి, శంకరయ్య, మల్లేష్, నాగార్జున, పి.శ్రీశైలం, నరేందర్, దుండిగల్ మైనార్టీసెల్ అధ్యక్షులు అమీర్, ప్రశాంత్ గౌడ్, ఎల్. టింకు గౌడ్, ఉదయ గౌడ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్‌కే మా మద్దతు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్‌కు తమ మద్దతు ఉంటుందని 27 వెనుకబడిన కులాల పోరాట సమితి నాయకులు ఆళ్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్ లోని పార్టీ కార్యాలయంలో అభ్యర్థి బండి రమేష్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బండి రమేష్ గెలుపునకు తామంతా కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. కేసీఆర్ అబద్ధాలు తప్పా తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. డబ్బు ఆశ చూపి ఓట్లను దండుకోడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు పెట్టి బంగారు తెలంగాణను మద్యం తెలంగాణగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే కాంగ్రెస్ గెలుపునకు తామంతా మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో అన్ని కులాలవారు, మతాలవారు దేశాలవారు కలిసి ఉంటున్నారని పేర్కొన్నారు. అలాంటి వారిని బీసీ కులాలని నుండి తొలగించడం చాలా బాధాకరం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 27 కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, బ్లాక్ ప్రెసిడెంట్ వేణు, రామకృష్ణ, రాజ్ పూత్, దుర్గా దేవి, కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి

▸ **ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద**



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

బీఆర్ఎస్‌తోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. 129 సూరారం డివిజన్ హనుమాన్ నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా చేరికల కార్యక్రమ ంలో 200 మంది యువకులు, మహిళలు గణేష్, అవినాష్, హరీష్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద మాట్లాడుతూ.. తొమ్మిదేండ్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేశామన్నారు. కేసీఆర్ మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటేయాల ని కోరారు. చేరిన వారిలో భాను, సంజయ్, జగదీష్, బాలరాజ్, బాల్ రెడ్డి, క్రాంతి, చైతన్య, సతీష్, రాజేందర్ రెడ్డి, మహావీర్ గణేష్, కే.గణేష్ ఉన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిఖ్, నాయకులు అమృత రెడ్డి, ఆర్.లక్ష్మి నారాయణ, మన్నెగణేష్ ఉన్నారు.

నన్ను కమ్యూనిస్టు ఎమ్మెల్యే అభ్యర్థి అనుకోండి



▸ **సీపీఐ, హమాలి నాయకులతో కొలన్ హన్మంత్ రెడ్డి**

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

తనను సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థిగా భావించి గెలిపించాలని కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాపూర్ నగర్‌లో హమాలి యూనియన్ నాయకులతో మాట్లాడారు. నేడు రాజకీయాలను బిజినెస్‌గా భావిస్తున్నారని తెలిపారు. తనను గెలిపిస్తే ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. సొంతంగా పేద విద్యార్థులకు చదువు, ఇండ్ల నిర్మాణం, చేయించానని తెలిపారు. ఎక్కడా కబ్జాలకు పాల్పడలేదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూసుఫ్, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ.. సీపీఐ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు వేలాది కమ్యూనిస్టు కార్యకర్తలు కాంగ్రెస్‌ను గెలిపించడానికి పనిచేస్తామన్నారు. కార్యక్రమానికి ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు స్వామి, దేవదానం అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్, కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ నాయకులు బాలరాజ్, ఖదీర్, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

6 గ్యారంటీ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి



▸ **కాంగ్రెస్ కూకట్‌పల్లి అభ్యర్థి బండి రమేష్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలే గెలిపిస్తాయని కాంగ్రెస్ కూకట్‌పల్లి అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కూకట్‌పల్లిలోని రామాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం వెంకట్రావునగర్, శేషాద్రినగర్, ప్రకాష్ నగర్, సాయిబాబా నగర్‌లో నియోజకవర్గ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరావులతో ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీలను ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనన్నారు. ఈ రెండు పార్టీలు ఈవీఎంల తారుమారుతో ఓట్లను దోచుకునే దొంగల ముఠా అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారు. కేసీఆర్‌ను ప్రగతి భవన్ ఖాళీ చేయాలని కోర్టు ఆదేశించినా నేటికీ ఖాళీ చేయలేదని విమర్శించారు. ప్రజలందరూ డిసెంబర్ 3న ఓట్లు వేసి బయటకు పంపడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతినెలా రూ. 2500 ఖాతాలో జమ చేస్తామన్నారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ సామాన్యుడిలా బతికితే పేదల బాధలు అర్థమయ్యేవని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, గుడేపు నాగరాజు, సునీల్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గోవింద్ గౌడ్, నాగరాజు, యశ్వంత్, వంశీ, జ్యోతి, దుర్గాదేవి తదితరులున్నారు.



బీజేపీ బలపర్చిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలుపు కోసం ఆయన కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, కుమార్తె ముమ్మారెడ్డి తేజశ్రీ కేపీహెచ్‌బీ డివిజన్ లోని వసంత నగర్‌లో ప్రచారం నిర్వహించారు.
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

జియాగుడలో బీఆర్ఎస్ ప్రచార జోరు..



నవతెలంగాణ-ధూల్ పేట్

జియాగుడలో కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మిత్ర ప్రచారం జోరుగా కొనసాగింది. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభించి పార్టీ శ్రేణులతో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కూరగాయలు అమ్మే వారితో, టిఫిన్ సెంటర్‌లో దోసెలు వేస్తూ, దుకాణాల వద్ద కరపత్రాలు పంచుతూ హోరాగా ప్రచార సాగింది. ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ కర్తవ్యమన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు.

కేసీఆర్ నియంత పోకడలతో ప్రజాస్వామ్యం అపహాస్యం

- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్
- శామీర్ పేట మండలంలో రోడ్ షో



నవతెలంగాణ-శామీర్ పేట

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నియంత పోకడలతో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోందని, కాంగ్రెస్ హయాంలో ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శామీర్‌పేట్ మండలంలోని పొన్నాల, బొమ్మరాసిపేట , బాబాగూడ, అలియాబాద్, లాల్గడి మలక్‌పేట్ , మురహరిపల్లి , తుర్కపల్లి, ఉద్దెమర్రి ఆరం , మజీద్‌పూర్ శామీర్‌పేట గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గడప గడపకి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి , రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ తో కలిసి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రచారం చేశారు. కాగా భారీ ఎత్తున మహిళలు యువకులు తరలివచ్చి జై కాంగ్రెస్ జై వజ్రేష్ యాదవ్ అంటూ నినాదాలు చేయడంతో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకుసాగారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... అసమర్థ నాయకులు మల్లారెడ్డి మేడ్చల్‌కు చేసింది ఏమి లేదని మేడ్చల్ లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. తాను వార్డు సభ్యుని స్థాయి నుండి ప్రజా సేవలో ఉన్నానని స్థానిక సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉందని మేడ్చల్ నుండి రెండు సార్లు ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోయానని మూడోసారి ఎమ్మెల్యే గా బరిలో ఉన్నానని తనను ఆశీర్వదించి చెయ్యి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్111 అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాఘ్నీ శంకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంఠం కష్ణారెడ్డి, శామీర్ పేట ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సరసం అశోక్ రెడ్డి, మేకల మహేందర్ యాదవ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ముజీబ్, బొమ్మరాసిపేట ఎంపీటీసీ ఇందిరా, రాంరెడ్డి, సుధాకర్ రెడ్డి, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడ్చల్ గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండా : వజ్రేష్ యాదవ్

మేడ్చల్ గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని మేడ్చల్ కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శామీర్ పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విలసాగరం అశోక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు బలరాం, మాజీ వార్డు సభ్యులు డి. ఎల్లం, రాపని శ్రీనివాస్, ఎస్టీ సెల్ నాయకులు హీరా లాల్, కార్యకర్తలు రాజు నర్సింగ్ రావు లు మంగళవారం మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కో ఆప్షన్ ముజీబ్, సీనియర్ నాయకుడు మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలుపు తథ్యం

- అలియబాద్ సర్పంచ్ గురక కుమార్ యాదవ్

నవతెలంగాణ-శామీర్‌పేట

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలుపు తథ్యమని అలియబాద్ సర్పంచ్ గురక కుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని అలియబాద్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలోమంగళవారం గ్రామంలో ప్రధాన వీధులలో 150 బైకులతో బారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ పార్టీ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోడూరి అశోక్, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు లింగం, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బాలక్రిష్ణ, మధుసూదన్ రెడ్డి తాడెం స్వామి, మల్లేష్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు

నవతెలంగాణ-ఘట్కేసర్

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌కు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందన్నారు. అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అధిక ధరలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. అందుకే హస్తం గుర్తుకే ఓటువేసి కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర జంగయ్యను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్‌షిప్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి వెంకట్ మాన్‌రెడ్డి, బద్దం వెంకట్రెడ్డి, సీనియర్ నాయకులు మెట్టు నర్సింహారెడ్డి, బద్దం సత్తిరెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎ.సత్యనారాయణరెడ్డి, హరి శ్రీనివాస్, శ్రవణ్ కుమార్‌రెడ్డి, వి. నవీన్ కుమార్ రెడ్డి, పోరెడ్డి వెంకట్రెడ్డి, ఎం. సజన్ కుమార్, బద్దం సత్తిరెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు : నర్సింహ రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ శామీర్‌పేట మండల యూత్ కమిటీ అధ్యక్షుడు బి. నర్సింహా రెడ్డి అన్నారు. మండలంలోని మజీద్ పూర్ గ్రామంలో బీఆర్ ఎస్ పార్టీ మండల యూత్ కమిటీ అధ్యక్షుడు బి. నర్సింహ రెడ్డి, స్థానిక ఎంపీపీ దాసరి ఎల్లూభాయి బాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వం లో అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, మూడోసారి కారు గుర్తుకు ఓటేసి మల్లారెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సరసం మోహన్ రెడ్డి, గురక కుమార్, మొలుగు గీత మహేందర్, నాయకులు దాసు, దాసరి నర్సింలు, నందు తదితరులు పాల్గొన్నారు.

విచారణ వేగవంతం

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు ఆయనను విచారించనున్నారు. ఈ ప్రమాదంలో 9 మంది చనిపోగా మరో 10మంది ఆపస్మారక స్థితికి చేరుకుని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన క్లూస్ టీమ్స్

మంగళవారం మరోసారి క్లూస్ టీం, ఫోరెన్సిక్ టీంలు సంఘటనా స్థలాన్ని పరిశీలించాయి. ఫైబర్ ఎయిర్ కూలర్ల బాడీలు తయారీకి వినియోగించే బెంజైల్ నైట్రేట్ (మిథైల్ బెంజిన్) డబ్బాలు, గేట్లకు వాడే షీట్లు(పాలీ షీట్లు), ప్లాస్టిక్ కార్పెట్లు, రెజిన్ రసాయనం డ్రమ్ములు నిల్వ ఉంచినట్టు తేల్చారు. అన్ని విషయాలను పరిశీస్తున్న ఈ బృందాలు కొన్ని నమూనాలను సేకరించారు. అగ్నిప్రమాదం జరిగిన అపార్ట్‌మెంట్ సమీపంలోని మరో అపార్ట్‌మెంట్‌లో రమేష్ జైశ్వాల్‌కు ఇలాంటిదే మరో గోదాంను పోలీసులు గుర్తించారు. అక్కడున్న కార్యాలయం నుంచి కొన్ని కీలక పత్రాలను సేకరించినట్టు తెలిసింది. ఇదిలా వుండగా మంటలతాకిడికి గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్లాస్టిక్ షీట్లు, బండిళ్లు కరిగి రోడ్డుపై ద్రవ రూపంలో పారాయి. రోడ్డుపై ఆయిల్ పారుతూ ఉండడంతో జీహెచ్ఎంసీ సిబ్బంది మట్టి పోశారు. భవనంలోని మిగిలిన ఆయిల్ డ్రమ్ములను జీహెచ్ఎంసీ సిబ్బంది బయటకు తీశారు.

క్యాబ్ డ్రైవర్స్ సంక్షేమానికి కృషి

- బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన 150 మంది క్యాబ్ డ్రైవర్లు



నవతెలంగాణ-ఉప్పల్

క్యాబ్ డ్రైవర్స్ సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రయివేటు క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు సాయి కుమార్,రాజు గౌడ్,రంజిత్ ఆధ్వర్యంలో 150 మంది క్యాబ్ డ్రైవర్లు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. అనంతరం క్యాబ్ డ్రైవర్లు సంపూర్ణ మద్దతును లక్ష్మారెడ్డికి ప్రకటించారు. తామంతా నడిపేది కారు తమ ఓటు కూడా కారు గుర్తుకే అని నినాదాలతో డ్రైవర్లు హోరెత్తించారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతో లబ్ది చెందారని.. వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, పార్టీ డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, సీనియర్ నాయకులు నేర్డం భాస్కర్ గౌడ్, పండ్ల కిషన్,పల్లె రాజ్ కుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్,ఎదుల కొండల్ రెడ్డి, కోల రవి కుమార్ గౌడ్, తిరుపతి యాదవ్, శ్యామ్ బాబు, సంతోష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి : కొలెటి దామోదర్



నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ సాయుధ పోరాటంలో భాగ స్వామిగా దాశరథి అనుంగు మిత్రుడుగా నైజాం నిరంకుశ కాలం జైలు జీవితం గడిపిన వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కొలెటి దామోదర్ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహిస్తున్న శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా వట్టికోట ఆళ్వారుస్వామి సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా దామోదర్ పాల్గొని మాట్లాడుతూ వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి నవల నాటి తెలంగాణ ఆర్థిక సమాజిక రాజకీయ పరిస్థితులకు దర్పణం అన్నారు. గ్రంథాలయ అభివృధి కి ఆయన నిరంతర కృషి చిరస్మరనీయం అన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో జర్నలిస్ట్ జయ సూర్య మాట్లాడుతూ వట్టికోట జీవితం అంతా పోరాట ఉద్యమాల మయం అని, పేదరికం అనుభవిస్తూ కూడా ప్రజల పక్షాన నిలిచిన మహా వ్యక్తి అని కొనియాడారు. కళా పోషకుడు వెంకట రెడ్డి పాల్గొన్న వేదిక పై చక్రపాణి తాళ్ళ పల్లి వందన సమర్పణ చేశారు

త్వరలోనే కాంగ్రెస్ నాయకులను జైలుకు పంపిస్తా

- అప్పుడు ఎట్లా ఉండే మేడ్చల్.. ఇప్పుడు ఎట్లా ఉంది!
- అభివృద్ధి చేశాం అందుకే ఓట్లు అడుగుతున్నాం
- కాంగ్రెస్‌వోళ్ళు ఓ దొంగల ముఠా,చెడ్డి గ్యాంగ్



నవతెలంగాణ-మేడ్చల్

తాను మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కాకముందుకు మేడ్చల్ ఎట్లుండే ఇప్పుడు ఎట్లా ఉందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో తిరిగి రోడ్డు షో,కార్నర్ మీటింగ్ లు నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏం కావాలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్టు తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా మంచి రోడ్లు,మంచి నీరు,24 గంటల కరెంట్ ఇస్తున్నట్టు చెప్పారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా,నేరాల నియంత్రణకు పటిష్టమైన పోలీస్ భద్రత కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్,నక్క ప్రభాకర్ గౌడ్‌లు ఇద్దరూ గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారని మూడోసారి కూడా వజ్రేష్ యాదవ్ ఓడిపోవడం ఖాయమన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పని చేసినా మేడ్చల్ కు ఏం లేదని విమర్శించారు.గతంలో ఓడిపోయిన వ్యక్తులందరూ కలసి తనను ఓడ కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. చెడ్డిగ్యాంగ్ ముఠాలాగా,దొంగలగా జట్టుగా ఏర్పడి తన మీదకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక మీద వారి భూ కబ్జాలు, పప్పులు ఉడకవని త్వరలోనే అందరిని జైలుకు పంపిస్తానని తెలియజేశారు.

విద్యనే కాదు నైపుణ్యాలనూ వెలికితీస్తున్నారు

- ది క్రీక్ ప్లానెట్ స్కూల్ మెర్క్యూరీ క్యాంపస్ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ది క్రీక్ ప్లానెట్ స్కూల్ మెర్క్యూరీ క్యాంపస్ బౌరంపేట వార్షికోత్సవ సంబురాలు అంబరాన్ని అంటాయి. విశిష్ట అతిథిగా చీఫ్ సైంటిస్ట్ అండ్ చైర్ బిజినెస్ డెవలప్మెంట్ మెంట్ అండ్ రీసెర్చ్ మేనేజ్మెంట్, సీఎస్ఐఆర్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డాక్టర్ శైలజ, ముఖ్య అతిథులుగా స్కూల్ చైర్మెన్ బొల్లినేని శీనయ్య, వైస్ చైర్మెన్ పాండరంగాచారి, ఫౌండర్ అండ్ డైరెక్టర్ నరేంద్ర ప్రసాద్ ఈడుపుగంటి, సీఓఓ జీవిని గద్దె, అకాడమిక్ హెడ్ జయ, నాయర్ విచ్చేశారు. కాస్మిక్ లాంబిస్ థీమ్‌తో సాగిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్యాలు ఆహుతులను అలరించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.హిమ జ్యోత్స్న వారి విద్యార్థులు వివిధ అంశాల్లో సాధించిన ప్రతిభ, వారి నైపుణ్యాలను వార్షిక నివేదికలో తెలియజేశారు. వారి పాఠశాలలో కేజీ నుంచి ప్లస్ 2 వరకు విద్యార్థికి కావాల్సిన అన్ని సదుపాయాలతో కూడిన విద్య దానికి తగిన ఉపాధ్యాయ బందం ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతేడాది పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలను కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం వారు పారితోషికంతో సత్కరించారు. డాక్టర్ శైలజ మాట్లాడుతూ.. ఈ పాఠశాలలోని విద్యార్థులకు కేవలం విద్యను మాత్రమే కాకుండా వారిలో దాగి ఉన్న జీవన నైపుణ్యాలను కూడా వెలికి తీయడం సంతోషాన్ని కలిగించిందన్నారు ఇలాంటి విద్యార్థులు భవిష్యత్‌లో సమాజ నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషించగలరని తెలిపారు. ప్రపంచంలో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండగలరన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నో ప్లాస్టిక్ నత్యం, పర్యావరణ పరిరక్షణ అత్యవసరం అంటూ సాగిన బుర్రకథ, అంతరిక్షంలో ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతం చేసిన చంద్రయాన్, ఆదిత్య ఎల్-1, టెర్రరిజం వద్దు శాంతి ముద్దు అంటూ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశాయి. తల్లిదండ్రుల తమ చిన్నారుల ఆటపాటలను చూసి మురిసిపోయారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

వినూత్నంగా నాయకుల ప్రచారం

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 24 నియోజకవర్గాలు ఉండగా..బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీ, ఎంఐఎం, బీఎస్పీ వంటి తదితర పార్టీలన్నీ ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయా పార్టీల నుంచి బీఫామ్ దక్కించుకున్న అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్లు వేయగా.. సోమవారం నుంచి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ షురు కాగా.. ఈనెల 15(నేడు) వరకు ఉపసంహరణకు గడువు ఉంటుంది. అనంతరం 30న పోలింగ్ ఉండడంతో అభ్యర్థులంతా ప్రచారంలో వేగం పెంచారు.

గతానికి భిన్నంగా కండువాలు, వాల్ పోస్టర్లలే కాకుండా.. ట్రెండ్‌కు అనుగుణంగా.. మొబైల్ ఫోన్ స్టిక్కర్లు, పౌచ్‌లు, పార్టీ సింబల్‌తో బ్యాడ్జీలు, టీషర్టులు, టోపీలు, కీ చైన్స్ ఇలా ఎన్నో వస్తువులపై తమ పార్టీ గుర్తులు, నాయకుల బొమ్మలు ఉన్న వాటితో ప్రచారం సాగిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు, కులసంఘాలతో భేటీలు, అపార్ట్‌మెంట్లలో గ్రూపు సమావేశాలు, పాదయాత్రలు, ప్రచార ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారాలు, బహిరంగ సభల్లో ఇవి ఎంతో ఆకర్షిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తమ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రచారం సందర్భంగా వీటిని ఉపయోగిస్తున్నారు. వృద్దులు, మహిళలు, కార్మికులు, కిందిస్థాయి ఉద్యోగులు సులువుగా గుర్తుంచుకునేలా ఈ తరహా ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ చేస్తూ.. వారిని తమ వైపు తీప్పు కునేలా ప్రయత్నిస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మాత్రం తమ పార్టీ సింబల్ అయి నా.. చేతి(హస్తం) గుర్తునే.. ప్రచార హస్తంగా మార్చుకుంది. కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కడికి వెళ్లిన ఆరు గ్యారంటీలతో పాటు 'హస్తం'ను చూపిస్తున్నారు. ప్రజలకు సులువుగా అర్థమ వుతుందన్న ఆలోచనలో భాగంగా ఆ పార్టీ అభ్యర్థులంతా వివిధ ప్రచారాల్లో తమ చేతినే పార్టీ (హస్తం) సింబల్‌గా చూపిస్తూ.. ప్రచారంలో బీఆర్ఎస్‌కు ధీటుగా సాగుతు న్నారు. ఈ తరహా ప్రచారంలో సీపీఐ(ఎం) కూడా ముందు వరుసలో ఉండగా.. ట్రెండ్‌కు అనుగుణంగా మిగతా పార్టీలు పెద్దగా ఆలోచించడం లేదనే సమాచారం. మొత్తానికి ఎన్నికల సమయంలో ఇలాంటి వస్తువులకు మంచి గిరాకీ ఉండడంతో పాటు నిర్వహకులకు సైతం ఉపాధి దొరుకుతోంది.

రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి



- రాజకీయ పార్టీల నాయకులతో సమన్వయ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని జిల్లాలోని ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వా గార్గ్, అమన్మిట్టల్, వ్యయ పరిశీలకులు ప్రేవమ్ ప్రకాశ్ మీనా, నాగే బాలాసాహెబ్ బాపూరావు, జిల్లా పోలీస్ అబ్జర్వర్ నేహా యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2023 నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు సభలు, అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలకు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచార సభలకు, సమావేశాలకు సువిధ యాప్‌లో లాగిన్ అయితే నిబంధనలకు లోబడి వెంటనే అనుమతుల మంజూరు వస్తుందని చెప్పారు. సువిధ యాప్ ద్వారా వస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేసేలా చొరవ చూపుతున్నట్టు తెలిపారు. ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలు దాటకూడదని, అన్ని రకాల రిజిస్ట్రర్లు తప్పకుండా మెయింటెన్ చేయాలన్నారు. ఎన్నికలకు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఏ పార్టీకైనా, ఇంకెవరికైనా ఇబ్బందులుంటే తమను నేరుగా సంప్రదించాలని, ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు సమావేశంలో అబ్జర్వర్ల దృష్టికి కొన్ని తీసుకురాగా ప్రత్యేకంగా లిఖితపూర్వకంగా నోట్ చేసుకున్నారు. ఈ మేరకు వారు సమావేశంలో తెలియజేసిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఎన్నికల అధికారులు, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, జిల్లా పోలీస్ అబ్జర్వర్, అధికారుల వివరాలిలా..

అసెంబ్లీ నియోజకవర్గం	అబ్జర్వర్ పేరు	ఫోన్ నెంబర్
మేడ్చల్	ఎస్.కె.జైన్	73370-47775
మల్కాజిగిరి, ఉప్పల్	పూర్వా గార్గ్	73370-47776
కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి	అమన్మిట్టల్	73370-47778

అసెంబ్లీ నియోజకవర్గం	వ్యయపరిశీలకుల పేరు	ఫోన్ నెంబర్
మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్	ప్రేమ్ ప్రకాశ్ మీనా	73370-47773
కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి	నాగే బాలాసాహెబ్ బాపూరావు	73330-47774

జిల్లా పోలీస్ అబ్జర్వర్ వివరాలు

జిల్లా పోలీస్ అబ్జర్వర్	నేహా యాదవ్	7337209990

- కలెక్టరేట్‌లోని ఎఫ్-26లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉంటారు.

ఎన్నికల పరిశీలకులను కలిసేందుకు వివరాలు, సమయాలు

ఎస్.కె.జైన్, మేడ్చల్, పరిశీలకులను మేడ్చల్ రిటర్నింగ్ ఆఫీసులో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు నేరుగా కలవవచ్చు.ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పూర్వా గార్గ్ అబ్జర్వర్‌ను కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో ఎఫ్-26లో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్యన నేరుగా కలవడానికి అవకాశం ఉంటుంది. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి ఎన్నికల, అమన్మిట్టల్ పరిశీలకులను ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్, ప్రగతినగర్‌లో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్యన నేరుగా కలువవచ్చు. వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీనాను కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులోని ఎఫ్-26లో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు నేరుగా కలువవచ్చును.బాలాసాహెబ్ బాపూరావు ఇండియన్ నేషన్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్, ప్రగతి నగర్‌లో ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు నేరుగా కలిసేందుకు వీలుంటుంది.

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేస్తున్న వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం హయత్‌నగర్ భాగ్యాలత వద్ద తిరుపతికి చెందిన దిక్కురి రెడ్డి రాజు వద్ద రూ. 15 లక్షలు, అదే ప్రాంతం వద్ద నల్గొండ జిల్లాకు చెందిన మర్రి ధర్మారెడ్డి వద్ద రూ.1 లక్ష, అదేవిధంగా ఎల్‌బీ నగర్‌లో బోడుప్పల్ కు చెందిన మిల్కురి అనిల్ అనే వ్యక్తి నుంచి రూ. 1,25,000 నగదు సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు. నవతెలంగాణ-హయత్‌నగర్

PROCLAIMATION NOTICE

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS: AT: HYDERABAD

I.A.No. 474 OF 2023
IN
I.A.No. 346 OF 2019
IN
O.S.NO. 1023 OF 2010

BETWEEN:

1. Sri Jairam Jadhav (Died as per Lr's S.No 10 to 17)
2. Smt. Radha Jadhav D/o. late Piraji Jadhav, And W/o. Sri Babu Rao Suryavanshi, Aged about: 70 Years, Occ: Retd Govt. Employee, R/o/ B-740,NGO. Colony, Vanas-thalipuram, Ranga Reddy District.
3. Smt. Kalavathi Jadhav D/o. Late Piraji Jadhav (Died Per Lrs)
4. Smt. Rohini Jadhav D/o. late Piraji Jadhav, And W/o. Sri Bhagawan Narayan Patwar, Aged about: 67 Years, Occ: Housewife, Resident of Post Dewhadi Gamdjo Ward, Indira Nagar, Tumser Road, T.Q. Tumer Dist, Bhandara-441912, Maharashtra.
5. Smt. Indira Kumari D/o. late Piraji Jadhav,And W/o. Sri Khalista Disouza, Aged about: 60 Years, Occ: Housewife, R/o. C/o. H.No. 1-1-21/51, Plot No.3, Road No.13, Rameshwara Nagar, Hydernagar, Hyderabad-500072.
6. Sri. M. Narayan Reddy S/o. M. Ram Reddy, S/o. M.Ram Reddy, Aged about: 70 Years, Occ: Retired Employee.
7. Sri M. Venu Gopal Reddy S/o. MK. Narayan Reddy, Aged about: 39 years, Occ: Pvt Employee,
8. Sri M. Ravindar Reddy S/o.M.Naryana Reddy, Aged about: 37 Years,
9. Smt. W. Preethi D/o. M. Narayan Reddy, And W/o. Sri W. Satish Kumar Aged about: 33 Years, Occ: Household.

Plaintiffs 6 to 9 are all residing at Plot No.57, H.No. 1-1-21/65, Road No. 9, Ram Naresh Nagar, Hyderabad - 500072.

10. Smt. Nirmala Jadhav, W/o Late Jadhav, Aged about 74 Yrs, Occu: House wife, R/o. BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:-SHIVAR,PO:-MIDC SHIVAR AKOLA, MAHARASHTRA- 444104.
11. Smt. Seema Ravindra kamlakar, W/o. Ravindrakamalakar, Aged about 49 Yrs, Occu: House wife, R/o 12-A SHIVDAYAL ANNEX, AMRAVATI ROAD, HINDUSTAN COLONY, PO:- UNIVERSITY CAMPUS, NAGPUR, MAHARASHTRA - 440033
12. Smt. Shah Vina Viralkumar W/o. Shah Viral Kumar, Aged about 47 Yrs, Occu: House Wife, R/o138, MAIN BAZAR, VYARA, GUJRAT- 394650
13. Miss Madhuri Jadhav D/o late Jadhav, jairam, Aged about 46 Yrs, Occu: House Wife, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104
14. Smt. Uma Parag Joshi, W/o Parag Joshi, Aged about 45 yrs, Occu: House Wife, R/o HOUSE NO. 1476/25 NEW SHANKAR NAGAR ROAD, RAUT NAGAR, KHARBI, HUDKESHWAR B.K PIPLA NAGPUR, MAHARASHTRA - 440034
15. Smt. Paronigar Geeta Piyush, W/o Piyush Paronigar, Aged about 44Yrs, Occu: House wife, R/o C-303 PALAK RESIDENCY OPP. NILKANTH RESIDENCY,CROSS ROAD KOSAD, AMROLI, SURAT, GUJRAT - 394107
16. Miss. Triveni Jaiaram Jadhav, D/o late Jai Ram Jadhav, Aged about 42 Yrs, Occu: House wife, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA- 444104
17. Suvarn Kumar Jairam Jadhav, S/o late Jaiaram Jadhav, Aged about 39 Yrs, Occu: Private Job, R/o BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104.
18. Smt: Komal Sandeep Chokhni, W/o Sandeep Chokhni Datt, Aged about 35 years Occupatin House Wife, R/o Road Thologaonkalamb, Thaiogoan Yavathmal, Maharastra - 445401.
19. Smt: Ketki Suvarnkumar, W/o Suvarnkumar Jadhav, Aged about 35 years, occ: Housewife,R/o. BEHIND Z.P. SCHOOL, VRUNDAVAN NAGAR, VTC:- SHIVAR, PO:- MIDC SHIVAR AKOLA, MAHARASHTRA - 444104
20. Smt. Pornima Prakash Malve, W/o. Sri Prakash Malve, Aged: 29 years, Occ: Housewife, R/o. KALA MARUTI ROAD, OLD CITY, NEAR KALA MARUTI MANDIR, AKOLA(RURAL), AKOLA, MAHARASHTRA 444002

....Petitioners/ Plaintiffs

AND

1. Sri Niranjan Jadhav(Died), S/o. late Piraji Jashav Aged about: 79 Years, Occ: Tailor,R/o. CIB Q. No. 792/C, Municipal H.No. 11-6-820,Red Hills, Nampallly, Hyderabad.
2. Sri Deepak Kumar Jadhav S/o. Late Piraji Jadhav, Aged about: 64 Years, Occ: Pvt, Employee, R/o. CIB Q. No. 792/C, Municipal H.No. 11-6-820,Red Hills, Nampallly, Hyderabad.
3. Sri. Rajkumar Jadhav S/o. Late Piraji Jadhav, Aged about: 62 , Occ: Self Employeed,R/o. Block No.3 Years 02, Gulmohar Apartments,Nampally, Hyderabad.
4. Sri D.P. Jadhav (Died), S/o. late Piraji Jadhav, Aged about: 88 Years, Occ: Retd. Asst. Commissioner of Police, R/o. Vasant Oscara, LBS Mumbai West, Mumbai - 400080.
5. Navaneetha D/o. Niranjan jadhav, Aged about: 34 Years, Occ: Household,R/o. C.I.B. Q.No. 792/C, Municipal,H.No. 11-6-820, Red Hills, Nampally,Hyderabad

.... Respondents/Defendants.

SALE OF IMMOVABLE PROPERTY

Whereas in the above mentioned case the below mentioned property is brought for sale. The Public Auction is going to be held by T.Vishal Singh Advocate Commissioner [Cell.No. 9704541106]on 08-01-2024at the schedule of property at 2 :30 pm onwards, therefore whoever is interested in purchasing the property in public auction they can attend and participate in bid which is opened to one and all as per the Rules. The Emd amount is fixed at Rs.10,000/- and the highest bidder has to deposit 1/4th of bid amount in cash immediately on the same day and remaining 3/4th amount should be deposited within 14 working days from the date of auction.

SCHEDULE OF PROPERTY

All that the House i.e., CIB Quarter No. 792/C bearing No. 11-6-820 admeasuring to 52.62 Sq.Yards or equivalent to 49.848 Sq.meters, Situated at Red Hills, Nampally, Hyderabad bounded by: North : CIB Q.No. 793/C, MCH No. 11-6-821, South: CIB Q.No. 791/C, MCH No. 11-6-819, East: CIB Q.No. 786/C, MCH No. 11-6-723, West: Road

//BY THE ORDER OF THE HON'BLE COURT//

A.CHANDRA SHEKAR
V. SHASHI KANTH REDDY
Advocates & Associates,
#4-7-132/13, Maruthi Nagar, Attapur, R.R.Dist-500048
7013252543, 8125676232

IN THE COURT OF V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 1846 of 2023

BETWEEN
Mohammed Akber Ahmed Khan ....Plaintiff
AND
Mr. Chandrashekhar Reddy ---------Defendant

NOTICE

To
Mr. Chandrashekhar Reddy S/o Late Raja Reddy, Age about: 45 years, Occ: Business, R/o 8-3-28/568/A, Rehmath Nagar, Yousufguda, Hyderabad, T.S.

Please take notice that the Plaintiff have filed the O.S. No. 1846 of 2023 on the file of V Junior Civil Judge, City Civil Court, Hyderabad. The Hon'ble Court was pleased to order Notice to Defendant, but you failed to receive the same. Therefore, the Hon'ble Court was pleased to order substitute service of Notice by this publication. Therefore, take Notice that the O.S. No. 1846 of 2023 on the file of V Junior Civil Judge, City Civil Court, Hyderabad., stands posted on 16-11-2023 at 10.30 A.M. before the aforesaid Court for your appearance. If you fail to appear on the date and time mentioned above either in person or through an advocate, the matter will be decided in your absence according to Law.

(BY ORDER OF THE COURT)
M/s MUSTAFA BASITH .AZRA SIDDIQUI .HAFSA MARIYA .AKSHAY KUMAR PANDAY. ADVOCATES
Off: #23-1-954/6, Sana Towers Moghalpura, Hyderabad.
Mob: 9885449061

IN THE COURT OF THE VII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
E.P.NO.565 OF 2019
IN
ABR.NO. 133 OF 2018

Between:
M/s.Aasritha Chit Fund(P)Limited .....Plaintiff/DHR
AND
Abdul Ghouse Jaleel and others .....Defendants/JDRs
JD.No.1: Abdul Ghouse Jaleel S/o. Abdulla Bin Mohammad Occ: Business, H.NO.17-8-419/2A, Yakutpura, Hyderabad.

TO WHOM SOEVER IT MAY CONCERN

In the above mentioned EP the below mentioned property is brought for sale to realize the decree/award debt Rs.23,06,622/- Auction is going to be held on 23-11-2023 at court premises at 10:30 A.M. Therfore whoever is interested in purchasing the property can attend and participate in bid which opened to one all. For report posted to 28-11-2023

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR.NO.1 ABDUL GHOUSE JALEEL Registered Mortgage vide Regd Document No.1821/2017 dated 01-04-2017

All that western Portion of property bearing Muncipal No.17-8-419/3/E, (Consisting of Ground Floor, First Floor and Second Floor), admeasuring 116.67 Square Yards or equivalent to 97.75 Square Meters situated at Bagh-e-Jahan Ara. Outside Yakutpura, Hyderabad, Telangana State

BOUNDARIES OF THE PROPERTY

North: Road 30'-0" wide, **South:** House No.17-8-419/9, **East:** Portion of House No.17-8-419/3/E, **West:** H.No.17-8-419/4/E

(BY ORDER OF THE COURT)
K.JAYAPAL
ADVOCATE
H.No.5-78/59/A/1, Sri Venkateshwara Colony, Gourelli Road, Kuntlur, Ranga Reddy Dist-501505, Cell: 8520836275
Counsel of Decree Holder

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.NO. 110 OF 2022

Between:
Kum V. Nikitha & another ... Plaintiffs
AND
Vupireddy Mallamma & others ... Defendants

NOTICE

To,
V.V. Dharma Raju S/o. Sathyanarayana Aged about 54 years, Occ; Agriculture, R/o. Plot No.466, Vivekanada Nagar, Kukatpally, R.R District.
... Defendant No.17

Please take notice that, the plaintiffs have filed the suit for partition and separate possessio of the suit schedule properties and declare the alleged Gift & Sale deeds are null and void situated at Inole (V), Patancheru (M), Sangareddy Dist., for the appearance of defendant No.17 in the above case. Hence the Hon'ble court order for publication of your appearance on 05-12-2023 other wise the court will decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
(V. RAM REDDY)
Advocate,
Sangareddy
Cell No.9704352514

IN THE COURT OF THE HON'BLE IST ADDL. JUNIOR CIVI JUDGE SHADNAGAR RANGA REDDY DISTRICT ::AT RAJENDRANAGAR
O.S.NO. 722 OF 2022

BETWEEN:
VadthyaBuji ....Plaintiff
AND
1. The Tahasildar, Shamshabad Mandal,
2. All concerned
...Defendants

COURT NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiff to declaration of the legal heirs of the deceased Late V. RAJU as lineal descendant, that the concerned authorities or people who are interested. by this paper publication made against all concerned, if you have any objection the all of you appear before the Hon'ble Court on 30-11-2023 at 10:30 A.M. to answer the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter will decided on merits and passed the appropriate orders.

(BY ORDER OF THE HON'BLE COURT)
(G. RAJENDER)
Advocate
Hyderabad

IN THE COURT OF HON'BLE. I ADDL.SENIOR CIVIL JUDGE: M.M DISTRICT AT : MALKAJGIRI
I.A. NO. 1089 OF 2018
IN
O.S.NO. 1534 OF 2013

Between:
Smt.Chandrakala and others .....Petitioners/Plaintiffs
AND
Sri.K.Krishna and others & others .....Respondents/Defendants
To,
1) Pinniti Venkat Ramaiah, S/o P.Nageshwar Rao, R/o.H.No. 1-9-342, Kushaiguda, ECIL, Hyderabad-62.
2) Peddy Prakesh, S/o.Muttaiah. R/o.H.No.2-10-1189, Chaithanya puri, Karimnagar, Karimnagar Dist
.....Respondent / Defendant No.5 and 6

NOTICE

Please take notice that the above said suit filed by the petitioners/ plaintiffs against Respondents/ Defendants for "Partition". The petitioners/plaintiffs filed O-9, R-4 Petition in the above case i.e I.A.No. 1089 of 2018 for your notice, the same is posted on 20-11-2023 for your appearance before the Hon'ble court at 10.30 A.M. That if you failed to appear on **20-11-2023 at 10.30 A.M,** before the above said court, then the matter will be decided in your absence, as per law.

// BY COURT ORDER //
J. INDRAVARDHAN GOUD
ADVOCATE
Plot No.131, Sairamnagar Colony Champapet, Hyderabad.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NALGONDA
OS.NO. 358 OF 2019

BETWEEN:
Kaveti @ Kunath Swarna Latha Rep. by GPA holder Kaveti Srinivas Rao
....Petitioner/Plaintiff
AND
Mohammad Jahangir Bee and others
....Respondents/Defendants

To, Defendant No.1 to 4.
01. Mohammad Jahangir Bee, S/o Late Mahaboob Ali W/o Mohd. You suf, Age: 62 yrs, Occ: House Hold,
02. Mohammad Afsar, S/o Mohd. Yousuf, Age: 42 yrs, Occ: House Hold,
03. Mohammad Mahaboob, S/o You suf, Age: 40 yrs, Occ: agriculture,
04. Mohammad Sayed Pasha, S/o Yousuf, Age: 37 years, Occ: agrculture,
All are R/o: H.No. 17-1-391/G/K/44, Singareni Colony, Saidabad,Hyderabad.

Take notice that the Petitioner/ Plaintiff has filed the above Suit against the Respondents/ Defendants for Injunction in respect of suit schedule property. The said case is stands posted to 29-11-2023 for appearance. Hence you're hereby directed in person or through advocate duly instructed before the above said Hon'ble court on 29-11-2023 at 10:30 AM without failure which the matter will be decided against us as per law.

(By the order of the Hon'ble court)
T. KIRAN KUMAR,
TS/426/1996
B. ASHOK KUMAR,
TS/1477/2009
ADVOCATES-NALGONDA.
Ph. No.9866705550, 9951080839
Nalgonda
Dt:14.11.2023.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NALGONDA
IA NO. 1248 OF 2019
IN
OS.NO. 358 OF 2019

BETWEEN:
Kaveti@Kunath Swarna Latha Rep. by GPA holder Kaveti Srinivas Rao
....Petitioner/Plaintiff
AND
Mohammad Jahangir Bee and others
....Respondents/Defendants

To, Respondent No. 1 to 4.
01. Mohammad Jahangir Bee, S/o Late Mahaboob Ali W/o Mohd. You suf, Age: 62 yrs, Occ: House Hold,
02. Mohammad Afsar, S/o Mohd. Yousuf, Age: 42 yrs, Occ: House Hold,
03. Mohammad Mahaboob, S/o You suf, Age: 40 yrs, Occ: agriculture,
04. Mohammad Sayed Pasha, S/o Yousuf, Age: 37 years, Occ: agrculture,
All are R/o: H.No. 17-1-391/G/K/44, Singareni Colony, Saidabad,Hyderabad.

Take notice that the Petitioner/ Plaintiff has filed the above I.A. against the Respondents/Defendants for Injunction in respect of Petition schedule property.The said case is stands posted to 29-11-2023 for appearance. Hence you're hereby directed in person or through advocate duly instructed before the above said Hon'ble court on 29-11-2023 at 10:30 AM without failure which the matter will be decided against you as per law.

(By the order of the Hon'ble court)
T. KIRAN KUMAR,
TS/426/1996
B. ASHOK KUMAR,
TS/1477/2009
ADVOCATES-NALGONDA.
Ph. No.9866705550, 9951080839
Nalgonda
Dt:14.11.2023.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : YADADRI DISTRICT : AT : BHUVANAGIRI
E.P.NO. 39 OF 2022

Between:
D.Mahender Reddy ...Decree Holder
And
P.Danaiah ...Judgment Debtor
To
P.Danaiah S/o. Pottella Balaiah, Aged about 51 years, Occ : Employee, R/o. H.No.7-131, Macha Boaram, Secunderabad – 500 015, Telangana State. Also at R/o. BSNL, Tarnaka Telaphone Exchange, Mani Road, Tranaka, Secunderabad – 500 015, Telangana State.
...Judgment Debtor

Please take notice that the above said E.P. is filed by the Decree Holder herein against JDR you seeking for money recovery suit in his favour. The above said matter stands posted on 01-12-2023 your appearance. Please make it convenient to appear either in person or through duly instructed agent on the said date at 10.30 A.M. before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

// BY ORDER OF THE COURT //
M.RAMA KRISHNA REDDY, JAGAN MOHAN REDDY, ADVOCATES
Flat No.504, Siddharth Shantiniketan, H.No.3-4-172 & 310, Opp. To Nrupatunga High School & College, Lingampally,

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

నేటి బాలల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

- విద్యే విద్యార్థి ఎదుగుదలకు బీజం
- వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్సై ఏడుకొండలు



నవతెలంగాణ-వనస్థలిపురం

దేశ భవిష్యత్తు నేటి బాలల చేతుల్లోనే ఉంటుందని, దేశానికి వారే వెన్నెముక లాంటి వాళ్లని వనస్థలిపురం ఎస్సై ఏడుకొండలు అన్నారు. విద్యనే విద్యార్థి భవిష్యత్తు ఎదుగుదలకు బీజం వేస్తుందని పేర్కొన్నారు. వనస్థలిపురంలోని హెరాల్డ్స్ హై స్కూల్‌లో మంగళవారం జరిగిన బాలల దినోత్సవంలో ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో సామాజిక కార్యకర్త, జర్నలిస్టు తలారి గణేష్ నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. చదువుతోపాటు ఆటపాటలు, వివిధ పోటీల్లో పిల్లలు రాణించాలని మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్య అన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఫాదర్ రాజశేఖర్, ఫాదర్ అశోక్, ప్రిన్సిపల్ సిస్టర్ అల్ఫోన్సా, టీచర్స్ మహేష్, పవన్ కుమార్, హర్షియా బేగం, బెర్నమదాన్సు, స్రవంతి, సునీత, ఝాన్సీ, శిరీష, పార్వతి, విమల, స్వరూపరాణి, రాజేశ్వరి, సిబ్బంది మేరమ్మ, మేరి, అర్చన తదితరులున్నారు.

మహేశ్వరం గడ్డ.. మనోహర్ రెడ్డి అడ్డా..

- కొత్త మనోహర్ రెడ్డి ప్రచారానికి బహ్మారథం పడుతున్న ప్రజలు



నవతెలంగాణ-మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది. బీఎస్పీ అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి విజయం నల్లేరు మీద నడకేనని, మహేశ్వరం గడ్డ.. కొత్త మనోహర్ రెడ్డి అడ్డా.. అని ప్రజలు నాయకులు అంటున్నారు. కొత్త మనోహర్‌రెడ్డి గెలుపును కోరుతూ కందుకూరు మండల పరిధిలోని రాచులూరు, బేగంపేట, తుర్కగూడ, గూడూరు, మాలగూడూరు తదితర గ్రామాల్లో మంగళవారం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. కొత్త మనోహర్ రెడ్డి ప్రచారంలో ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో స్థానికేతరులకు కాకుండా స్థానికుడైన మనోహర్ రెడ్డిని గెలిపించుకుంటామని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారన్నారు. భూకబ్జాలతో వేల కోట్ల రూపాయలు సంపాదించుకునే స్థానికేతరులను గెలిపిస్తే రానున్న రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గంలో భావితరాలకు ఒక్క గజం స్థలం కూడా మిగలదని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే పేదల పక్షాన నిలబడ తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు వచ్చే జీతాన్ని ప్రజలకే ఖర్చు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మహేష్ చారి, బీఎస్పీ నాయకులు సంతోష్ ముదిరాజ్, దూస కంటి రవి, ఘన్సీరామ్, అశోక్, ఆనంద్ పట్వారి ఆయా గ్రామాల నాయకులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

'ఎల్బీనగర్' నుంచి పోటీ చేయడం నా అదృష్టం

- బీఆర్ఎస్ బెదిరింపులకు భయపడేది లేదు : మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ-ఎల్‌బినగర్ :

ఎల్‌బినగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్, రాక్ టౌన్ కాలనీలో డా.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి పోటీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ పార్టీ విధ్వంసం సృష్టిస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. 20 ఏళ్ల చరిత్రలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, జాతీయస్థాయిలో ఉంటూ రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను పర్యవేక్షిస్తూ పార్టీ కొరకు కృషి చేస్తున్నన్నారు. పార్టీ ఫిరాయింపుదారుడు, రౌడీయిజం చేస్తూ, కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తానంటే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఒకరినొకరు తిట్టుకున్న సుధీర్ రెడ్డి, రామ్మోహన్ గౌడ్ కలయిక దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకున్నట్టుగా ఉందన్నారు. ఇగ బీజేపీ వాడిపోయిన పుష్పం లాంటిదని, దైవారాధన పనికిరాదన్నారు. కళ్ళముందు అభివృద్ధి అంటున్నారు మరి నాగోల్ డివిజన్‌లో బండ్లగూడలో బస్తీ దవాఖానాలు లేవు, మురికి కాలువ లేవు, చెరువులు కబ్జా పెట్టడం వల్ల వర్షాకాలం వరదలతో కాలనీలు మునిగిపోతున్నాయన్నారు. ఆర్ కృష్ణయ్య హయాంలో ఫ్లై ఓవర్లకు నిధులు విడుదలయితే పూర్తి అయ్యే సమయానికి ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డి అంతా నేనే చేసినట్లు చెప్పడం ఎవరికో పుట్టిన బిడ్డకు తండ్రి నేనే అన్నట్టుగా ఉందన్నారు. కార్యకర్తలు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని మార్గదర్శకం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో వృత్తి విద్య, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లోకల్ నాన్ లోకల్ అని తేడా లేకుండా అందరికీ లభించేలా కృషి చేస్తానన్నారు. మార్పు రావాలంటే కారు పోవాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, వజీర్ ప్రకాష్, డివిజన్ ప్రెసిడెంట్ మంజుల రెడ్డి, కృపాకర్ రెడ్డి, చెరుకు చిరంజీవి గౌడ్, డా.సత్విన్‌శైలజ రెడ్డి, టీజేఎస్ పల్లె వినయ్, రంగారెడ్డి, సీపీఐ బొడ్డుపల్లి కృష్ణ, రాము గౌడ్ రాక్ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి,జయప్రకాష్ సేటు, అడ్వకేట్ వెంకట్ గౌడ్, ఉపేందర్, నర్సింహ, సురేందర్ రెడ్డి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



సమతుల్యమైన ఆహారంతో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు

- ప్రముఖ డయాబెటిస్ నిపుణులు డాక్టర్ నాగేందర్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

ప్రపంచ మధుమేహ దినోత్సవంను పురస్కరించుకొని వనస్థలిపురంలోని శ్రీకృష్ణ డయాబెటిస్ కేర్ అసోసియేషన్, డయాబెటిస్ ఎండ్రకాలజిస్ట్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రముఖ డయాబెటిస్ నిపుణులు డాక్టర్ జక్కా నాగేందర్ రెడ్డి డయాబెటిస్‌పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ సమతుల్యమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, బరువును అదుపులో ఉంచుకోవడం ద్వారా డయాబెటిస్ రాకుండా నివారించుకోవచ్చునన్నారు. యోగ, మెడిటేషన్ ద్వారా డయాబెటిస్ ను ముందుగానే గుర్తించి సరైన చికిత్స తీసుకున్నట్లయితే కిడ్నీ, గుండె జబ్బులు, కంటి నరాల సమస్యలను నివారించుకోవచ్చునన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని సుమారు 100 మందికి పైగా ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డయాబెటిస్ కేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా ఫ్రీ హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-సిటీ బ్యూరో :

ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఫ్రీ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్టు శ్రీకృష్ణ డయాబెటిక్, ఎండ్రో క్రేన్ సెంటర్ యం.డీ. డాక్టర్ జక్క నాగేంద్ర రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ప్రజలు తమ యొక్క వ్యక్తిగత ఉద్యోగ నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురై రకరకాల వ్యాధులకు గురవుతున్నారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం అవగాహన ఉండాలన్నారు. డయాబెటిస్, బీపీ, షుగర్ వంటి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ ఆహార అలవాట్లు క్రమం తప్పకుండా వ్యాయామం బరువు అదుపులో ఉంచుకోవడం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునన్నారు. ఈ హెల్త్ క్యాంపులో ప్రజలకు అవసరమైన బీపీ, షుగర్, థైరాయిడ్ టెస్టులు ఫ్రీగా చేసి సలహాలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డయాబెటిస్ కేర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానికుడిని.. నా కృషిని గుర్తించండి



- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-హాయత్ నగర్

తాను స్థానికుడిని అని రెండు సార్లు తాను చేసిన అభివృద్ధిని చూసి గుర్తించాలని ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మంగళవారం చింతలకుంట పల్లవి గార్డెన్స్ నందు నియోజకవర్గ టు వీలర్స్ మెకానిక్స్, ఆటో మొబైల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు సుధీర్ రెడ్డి కి ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని ట్రాఫిక్ విషయంలో ఫ్రీ సిగ్నల్ వ్యవస్థ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే పలు సమస్యలను ప్రస్తావిస్తూ అర్హులైన నిరుపేద మెకానిక్ వారికి డబల్ బెడ్ రూమ్స్ ఇప్పించాలని కోరారు. అలాగే కస్టమర్ వాహనాలు ట్రయల్ కోసం వెళ్లే సమయంలో ట్రాఫిక్ పోలీసులతో ఇబ్బందులు జరగడం జరుగుతుంది.కావున ట్రాఫిక్ పోలీసు వారికి కూడా పలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కష్టజీవులు అంటేనే మెకానిక్స్ అని తెలిపారు. టు వీలర్స్ మెకానిక్స్, ఆటో మొబైల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలు తప్పకుండా పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే మీ యొక్క అసోసియేషన్ మీటింగ్ కొరకు స్థలం కూడా కేటాయిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్,మేడ్చల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్,జనరల్ సెక్రటరీ నరేందర్ యాదవ్,జగన్ గౌడ్,మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రిలయెన్స్ హైటెక్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

నవతెలంగాణ- ధూల్‌పేట్

రిలయెన్స్ హైటెక్ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు వివిధ రకాల ఆటలు, పాటలు, ప్రోగ్రాం లు నిర్వహించి విద్యార్థులను ఉత్తేజపరిచారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) అభ్యర్థిని సన్మానించిన ఆప్ రాష్ట్ర కన్వీనర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి ఎం దశరథ్‌కు మద్దతు కోసం మంగళవారం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి సీపీఐ(ఎం) నగర నాయకత్వం వెళ్లి కలిసింది. ఈ సందర్భంగా ఆప్ రాష్ట్ర నాయకులు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎం దశరథ్‌ను శాలువాతో సన్మానించారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే శక్తులకు తమ మద్దతు ఉంటుందని ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి. సుధాకర్ తెలిపారు. ఆయనతో పాటు రాష్ట్ర నాయకులు రాము, సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్, సీపీఐ(ఎం) నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మంగళ్‌హాట్ డివిజన్‌లో సునీతా రావు పాదయాత్ర

నవతెలంగాణ -సిటీ బ్యూరో

కాంగ్రెస్ పార్టీ గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మొగిలి సునీత మంగళవారం మంగళ్‌హాట్ లో పాదయాత్ర నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు "హామీల" కరపత్రాలను ఈ సందర్భంగా ఆమె ప్రజలకు అందజేశారు. చేయి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు





స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ నాయకులకు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఎం. భాస్కర్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ మెంబర్ ముజాహిద్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం గృహకల్పలోని టీఎన్జీవోస్ భవన్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), జిల్లా కార్యదర్శి విక్రమ్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్, ఈసీ సభ్యులు శంకర్, శ్రీధర్‌తో పాటు వారి కార్యవర్గాన్ని కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముజీబ్, విక్రమ్ కుమార్‌కు పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ సభ్యులు సుదర్శన్, సూర్య ప్రకాష్, సోహైల్, యోగి, లక్ష్మీపతి, జంబయ్య, కృష్ణ, అనిల్, శివ, అజీజ్, జమీల్, పరమేష్, మహేందర్, రవి, రాజేందర్, శహిద్ అలీ, సాయి కార్తిక్, ఉదయ్ పాల్గొన్నారు.

LOST OF PASSPORT

I NAGARJUNA TADURY S/o. VENKATA RAMANA RAO TADURY residing at Flat No. 301, Surya Residency, SBI Colony, Gandhi Nagar, Musheerabad, Hyderabad, Telangana-500020 have lost **PASSPORT No. A61 40454** issued on 14.09.1998 at BANGALORE and expired on 13.09.2008.

If anyone traced passport, please hand over to me.

Date: 14.11.2023
Place: HYDERABAD
NAGARJUNA TADURY

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా కోర్టు : కాకినాడ

O.S. 31/2022 మరియు
I.A. 248/2022; I.A. 375/2022

Between:
బొడ్డు పరమేశ్వరరావు ...ప్లయిన్‌టిఫ్ / పిటీషనర్
మరియు
రాయవరపు జయదేవమణి ...డిఫెండెంట్ / రెస్పాండెంట్

To,
రాయవరపు జయదేవమణి, S/o. సీతారామాంజనేయులు, ఫ్లాట్ నెం. 201, బ్లాసమ్ అపార్ట్‌మెంట్స్, ఇందిరానగర్, రిలయన్స్ ఫ్రెష్ ప్రక్కన, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, కె.వి. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

పై దావాలో మీరు ప్రతివాదిన్నూ, I.A. 248/2022లోను మరియు I.A. 375/2022లోను 1వ రెస్పాండెంట్ అయివున్నారు. పై నెంబర్ దావాలోను, I.A. 248/2022 ఇంజంక్షన్ పిటీషనులోను మరియు I.A. 375/2022 ఇతరులను దావాలో ప్రతివాదులుగా చేర్చుమను పిటీషనులోనూ మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు మరియు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ దావా మరియు పిటీషన్‌లు **ది. 11-12-2023సం॥ తేదీన** వాయిదా అయివున్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
డో.నెం. 12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
ఫోన్ : 0884-2367503
సెల్ : 98483 14081

కాకినాడ.
ది.14-11-2023

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt. Gouri Padma W/o Krishna**, has approached M/s Shriram Finance Ltd, Shalibanda Branch, Hyderabad for depositing his title deeds Registered Sale Deed vide Doct.No. 7262 of 2017, dated 16-05-2017 & Registered Rectification Deed vide Doct.No. 518 of 2023, dated17-01-2023 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to **Smt. Gouri Padma W/o Krishna** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that piece and parcel of Premises bearing No.22-638, (PTIN No.1177017362) on Plot No. 638 East part, admeasuring 100 Sq.Yds equivalent 83.61Sq.Mtrs, having Plinth area 265Sq.Ft of ACC in forming Part of Sy.No.94, 95, 96, 97 & 103, situated at Almasguda Village, Balapur, Under Badangpet Nagar Panchayat, Telangana state and Bounded as Follows:

NORTH : Plot No. 625
SOUTH : 20' Wide Road
EAST : Plot No.637
WEST : Plot No. 638.

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

IN THE COURT OF THE HON'BLE XXVI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

Arbitral Application No: 8 of 2020

Between
B. Babitha W/o. B. Murali
Aged about: 41 years, Occ Household, R/o. H.No. 5-9-754, Gunfooundry, Abids, Hyderabad. ...Petitioner/Respondent No.1

And

1. M/s. Shriram City Union Financial Ltd. Having, registered Office at No. 123, Angappa Naiken Street, Chennai and with Administrative Office at 3-6-478, 4th Floor, Anand Estates, Liberty Road, Himayathnagar, Hyderabad, Branch Office at Lakdikapul Branch, Rep. by its GPA Holder & Divisional Executive M. Srinivasa Rao S/o. Satyanarayana, Aged about 42 years, H. No. 1-8-525/B, Hind floor, Main Road, Chikkadpally, Hyderabad. ...Respondent/Claimant
2. Sri S. Nageswara Rao, Sole Arbitratior, H.No. 3-6-629, Bhoopal Reddy Complex, 4" floor, Street No. 8, Himayathnagar, Hyderabad-29. ... Respondent/Sole Arbitrator
3. K. Satyanarayana Reddy, Aged about: 52 years, R/o. H.No. 1-23-268, F.No. 334, Telecom Colony, Khanjiguda, Hyderabad.
4. T. Suresh S/a. Surender, Aged about 36 years, R/o. H. No 6-3-252/4/2, Erramanzil, Somajiguda, Hyderabad.
6 K. Venkat Reddy, S/o. Laxma Reddy, Aged about: 42 years, R/o H No. 7-716/1, Subash Nagar, Jeedimetla, Hyderabad
6. B. Murali 5/a. Laxmatah, Aged about: 42 years, R/o H.No. 5-9-754, Gunfoundry, Abids. Hyderabad. ....Respondents/Respondents 3 to 6

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **15-11-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//By Order of the Court//
Mahalingappa, Advocate
11-1-889/10, Seetarambagh,
Nampally, Hyderabad.
[Counsel for petitioner]

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVI JUDGE SHADNAGAR RANGA REDDY DISTRICT :: AT RAJENDRANAGAR

O.S.NO. 207 OF 2023

BETWEEN:
PasupulaNirmala & Others ....Plaintiffs
AND
1. The Tahasildar, Shamshabad Mandal,
2. All concerned ...Defendants

COURT NOTICE

It is informed and notice that the above suit has been filed by the plaintiffs to declaration of the legal heirs of the deceased Late PasupulaDayasagar as lineal descendant, that the concerned authorities or people who are interested. by this paper publication made against all concerned, if you have any objection the all of you appear before the Hon'ble Court on 12-12-2023 at 10:30 A.M. to answer the claim in the above suit either personal or through an Advocate, otherwise the matter will decided on merits and passed the appropriate orders.

(BY ORDER OF THE HON'BLE COURT)

(G.RAJENDER)
Advocate
Hyderabad

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM-IX ADDITIONAL METROPOLITAN MAGISTRATE AT : KUKATPALLY

O.S.No 1332 OF 2022

Between:-
OHANA Homes rep by it's Managing partner
Sri. Manchuri Manohar Reddy ....Petitioner/Plaintiff
AND
Mr. Mohammed Ashfaq & others ...Respondents/Defendants

To;
Mr. Mohammed Ashfaq, S/o Mr.Mohammed Ishaq, aged about 49 years, occ:business H.No.11-3-137, New Mallepally, Hyderabad-500001;
2. Mr.Mohammed Abdul Mohsin, S/o Mohammed Abdul Wahab, aged about 34 years, occ:business Plot No.49, 8-1-363/49, Adityanagar, Tolichowki, Hyderabad-500008
3. Mrs.Hameeda Begaum, W/o Abdul Wahab, aged about 70 years, occ:business, H.No. 8-1-363/49, Adityanagar Colony, Tolichowki, Hyderabad-500008

Please take notice that, the Petitioner/plaintiff has instituted the above suit No. 1332/2022 against you the addressee No.1 to 3 for Perpetual Injunction and the same is posted for your appearance on.24-11-2023, hence you are hereby directed to appear, before the Hon'ble I Additional Junior Civil Judge, cum IX Additional Metropolitan Magistrate at.Kukatpally, Prashanthnagar court complex, on 24.11.2023 at.10.30am either in person or through Advocate, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
T. SREENIVASA REDDY
Advocates,
Off: 3-11-467/NR,
Shivaganga Colony,
L.B.Nagar, Hyderabad-74

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S.NO. 1916 OF 2018

Between:-
M/s Bank of Baroda Gandhi Nagar Branch, Hyderabad, rep by its Assistant General Manager Sri.D.M.Channa Veeraiah S/o Panchaksharaiah, Aged about 56 years, R/o. Hyderabad. ....Plaintiff
A N D
Smt.B.V.Padma Sobha ....Defendant

To
Smt.B.V.Padma Sobha W/o B.V.Rajeshwar
Aged about 39 years, Occ: Business, # Shop No.S-5, Plot No.160, Janapriya Sainest Apartments, Shopping Complex, S.R. Naik Nagar, Jeedimetla, Hyderabad-500055. .....Defendant

Please take notice that the plaintiff/Bank filed above suit against you for recovery of money together with interest thereon along with costs. The suit is posted to 24-11-2023 for your appearance. You are required to appear before the Hon'ble Court on 24-11-2023 at 10-30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
N.V.SUBBA RAJU
ADVOCATE
6-4-471, Krishna Nagar Colony,
Opp: Gandhi Hospital, Bholakpur,
Secunderabad - 500 080
Ph: 64515178, 9246580178

BEFORE THE II ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDCHAL

O.S. No. 180 of 2020

Between:
M. Padmavathi and others .....Plaintiffs
And
C. Laxmi Kanth C Seth and others ...Defendants

Defendant No.1, 3, 4, 6 & 7:
1.C. Laxmikanth C Sheth, S/o. Chimanlal J Sheth, aged about 59 years, occupation: business, resident of Flat No. 106, Kabra Complex, 61 M.G. Road, Secunderabad.
3. Ishrath Jahan, W/o. Meeraj Ahmed Mohammed R/o. H. No. 16-9-407/7/6, Waheed Nagar, Old Malakpet, Hyderaabd.
4. Meraj Ahmed Mahammed, S/o. Mohd. Shabbir, R/o. 16-9-407/7/6, Waheed nagar, Old Malakpet. Hyderabad
6. Zareena Begum, W/o. Abdul Hafeez, 36 years, R/o. House no. 18-12-418/A/317, Hafez Baba Nagar, Chandrayangutta, Hyderabad. Adhhar no. 7211 6446 9045.
7. Mohd Faheem, S/o. Mohd. Abbas, aged 46 years, Resident of 18-12-418/g/2, Hafez Baba Nagar, Chandrayangutta, Hyderabad.

You may please take notice that the above O.S. No. 180 /2020 is filed against you for the Declaraton, Delivery of possession and Cancellation of Sale Deeds. The above Case is posted to 19-12-2023 for you appearance. You here by informed by the order of the court to attend before the above court on **19-12-2023 at 10.30 a.m.** to submit your version regarding the case filed against you. If you fail to attend on the said date, the Hon'ble Tribunal may hear the petitioner and may pass the orders on merit.

(BY THE ORDER OF THE COURT)
Kota Sameer Kumar (5913)
Advocate
1-9-34/4/A/2, Near E Seva,
Beside Sree J.V. High School,
Ram Nagar, Hyderabad
Ph.9849120443
E-Mail: kotsamadv@yahoo.com

అభివృద్ధి అంటే ఫ్లైఓవర్లు కాదు..

- ఎల్‌బినగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి



నవతెలంగాణ-ఎల్‌బినగర్ :
రాష్ట్రంలో సామాజిక న్యాయం, ప్రజా స్వామ్య తెలంగాణ కోసం బీజేపీని గెలిపించాలని ఎల్‌బినగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కోరారు. మంగళవారం చైతన్యపురి డివిజన్‌లో కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తాతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పార్టీలకు భిన్నంగా సామాన్య కార్యకర్తలకు ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం బీజేపీలోనే సాధ్యమన్నారు. కేంద్ర నిధులతో చేపట్టిన పనులను కూడా తానే చేపట్టినట్టు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రచారం చేసుకోవడం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. కేవలం ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లను చూపించి, నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మౌలిక వసతుల కల్పనకు నోచుకోని ఎన్నో కాలనీల గురించి తన పదవీకాలంలో ఏం పనులు చేపట్టాడో సుధీర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చెప్పాలన్నారు. అభివృద్ధి అంటే కేవలం ఫ్లైఓవర్లు మాత్రమే కాదని, ప్రజలకు మౌలిక వసతులను కల్పించినపుడే నిజమైన అభివృద్ధి సాధించినట్లన్నారు. అన్ని వర్గాల సమగ్ర అభ్యున్నతి ఒక్క బీజేపీతోనే సాధ్యమన్నారు. అనేక కాలనీల వరద ముంపు సమస్యకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చెరువుల కబ్జానే ప్రధాన కారణమని, తాను చెరువులను కబ్జా చేయలేదని చెప్పే ధైర్యం సుధీర్‌రెడ్డికి లేదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, అతని అనుచరులు, బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆగడాలు శృతి మించిపోయాయన్నారు. ఎమ్మెల్యే అరాచకాల నుంచి విముక్తి పొందడం కొరకు నియోజకవర్గ ప్రజలు నవంబర్ 30 కోరకు ఎదురు చూస్తున్నారన్నారు. నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు పంగనామాలు పెట్టి, తానేదో అభివృద్ధి కొరకు అధికార పార్టీలో చేరినట్లు సుధీర్‌రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడన్నారు. సుధీర్‌రెడ్డిని కనుక ఒకవేళ మళ్లీ గెలిస్తే, నియోజకవర్గంలో మిగిలిన ఖాళీ స్థలాలను కూడా స్వాహా చేస్తాడన్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన సుధీర్‌రెడ్డి ప్రజాతీర్పును అపహాస్యం చేశాడన్నారు. మధుయాష్కీ కూడా అమెరికా, ఢిల్లీ యాత్రల్లో ఉంటాడు తప్ప నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండన్నారు. గత 16 సంవత్సరాలుగా ఎలాంటి పదవి లేకున్నా నిత్యం నియోజకవర్గ ప్రజలతోనే ఉంటున్న తనను ఈసారి ఆశీర్వదించి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని సామ రంగారెడ్డి కోరారు.

జీహెచ్‌ఎంసీ ఫలితాలు పునరావృతం : రంగా నర్సింహగుప్త

కార్పోరేటర్ రంగా నర్సింహగుప్త మాట్లాడుతూ అందరికీ తలలో నాలుకలా ఉండే సామ రంగారెడ్డిని గెలిపిస్తే, నియోజకవర్గం అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నారు. బీజేపీ గెలుపు కొరకు అన్ని వర్గాల ప్రజలు స్లీపర్ సెల్‌గా పని చేస్తున్నారన్నారు. జీహెచ్‌ఎంసీ ఫలితాలను పునరావృతం చేసి సామ రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి చైతన్యపురి డివిజన్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజపీ డివిజన్ అధ్యక్షులు వినోద్‌కుమార్ యాదవ్, రుద్రారపు శంకర్, కృష్ణ ప్రకాష్, పర్ల శివ నవీన్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ కృష్ణ, అంజిబాబు, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలను ఆదుకున్న బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చేనేతల ప్రభుత్వమన్నారు. మళ్లీ అధికారంలోకి రావడం తధ్యమని చెప్పారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు ఉన్న 3 వేల చేనేత మిత్ర ను ఐదు వేలకు పెంచుతామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా చేనేత రుణమాఫీ తో పాటు నేతన్నల కోసం ఇంకా ఏమైనా చేయాలని ఆలోచనతో పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ తాను 94లో ఎమ్మెల్యే అయినప్పుడు చేనేత కార్మికుల బాధలు ఇంత అంత కాదన్నారు. కానీ నేడు రాష్ట్రంలో 75 సంవత్సరాలలో సాధించని ప్రగతిని ఇప్పుడు సాధించుకున్నామన్నారు. గత కేంద్ర ప్రభుత్వాలు చేనేత లకు ఎంతో కొంత నిధులను అందించి ఆర్థిక భరోసాని ఇచ్చేదుకు కానీ ఈ నేడు ఈ మోడీ ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. హ్యాండ్లూమ్స్ అడ్వైజర్ బోర్డు తో సహా అనేక చేనేత కార్మికుల పథకాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ లు మన చేనేతల కోసం ఆలోచన చేస్తున్నారని ఇప్పటికే చేనేత రంగంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు పరచడంతో నాడు వర్కర్‌గా ఉన్నవారు నేడు యజమానులుగా అయ్యారని ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు నిదర్శనమ న్నారు. చేనేత కార్మికులంతా సమైక్యంగా ఐక్యంగా మెలుగుతూ మనకోసం పనిచేసే ,మన ఆర్థిక అభివద్ధి కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన చేనేత కార్మికులను కోరారు.

హస్తం గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్‌ను గెలిపించండి



నవతెలంగాణ - మీర్‌పేట్
హస్తం గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు చల్లా కవితా బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం అన్నారు. మీర్ పేట్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కెఎల్ఆర్ విజయలక్ష్మి ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం, ప్రతి నెల రూ. 2500, రూ.400లకే గ్యాస్ సిలిండర్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ కందాల బాబు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్, కంటెస్టెంట్ కార్పొరేటర్ చల్లా సునీత ప్రభాకర్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, అధ్యక్షురాలు పేట జ్యోతి, కంటెస్టెంట్ కార్పొరేటర్ ఆల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, పైళ్ల శేఖర్ రెడ్డి, పరుశురాం, కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-చైతన్యపురి

విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గెలుపుపై ఆర్కేపురం డివిజన్‌లోని ద్వారక నగర్‌లో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ ఆధ్వర్యంలో ఇంటీంటీ ప్రచారాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ గెలుపు ఖాయమని, మెజార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు సైనికులా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారి, లింగ స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్, శ్యామ్ గుప్త, సాజిద్, శ్రీమన్నారాయణ, యాదవ రెడ్డి ,మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బాలలకు విద్యతో బంగారు భవిష్యత్తు





నవతెలంగాణ సంతోష్ నగర్
బాలలకు సరియైన విద్య అందించడంతో చక్కని సమాజాన్ని సృష్టించుకోబోతున్నామని, దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్లు మనం ఆచరణలో పెట్టుకుని నేటి బాలులే రేపటి పౌరులు.. రేపటి భవిష్యతే ఈనాటి బాలుల పెంపకంపై ఆధారపడి ఉందని సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ మెట్రో పాలిటన్ లీగల్ సర్వీస్ అథారిటీ రాధిక జైస్వాల్, గౌతమ్ మోడల్ పాఠశాల చైర్మన్ ఎం. వెంకట్ నారాయణ అన్నారు. మంగళవారం మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని అస్మాన్ ఘడ్ లో గౌతమ్ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (ఆర్ట్ ఫెస్టివల్) బాలల దినోత్సవం సందర్భంగా సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ రాధికా జైస్వాల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. గౌతమ్ మోడల్ స్కూల్ చైర్మన్ ఎం. వెంకట నారాయణ, పి. సత్యనారాయణ రాజు(పిఏఎల్‌వి, ఎంఎల్ఎస్ ఏ) ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాగుండాలంటే నేటి పిల్లలు ఆరోగ్యవంతమైన వాతావరణంలో పెరగాలని అనేవారని, బాలలపై ఆయన చూపిన శ్రద్ధ సూక్తులు కారణంగానే ఆయన జయంతి నాడు బాలల దినోత్సవం నవంబర్ 14న ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు. వివిధ వేషాలంకరణ (చాచా నెహ్రూ, ఝాన్సీబాయి, డాక్టర్స్, పోలీస్) లో అందరినీ అలరించారు. ఆర్ట్స్ ఫెస్టివల్ ను పురస్కరించుకొని గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యం మండల ఆర్ట్, డూడుల్ ఆర్ట్, లాండ్ స్కేప్ ఆర్ట్, పోస్టర్ తయారీ (సైబర్ సెకగ్గిరిటీ, బలహీనులకు న్యాయం గ్లోబల్ శాంతి వంటి సమకాలీన సమస్యలపై) వంటి వివిధ కళల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికిలాశారు. రాధికా జైస్వాల్ ముఖ్య అతిథి బాలలను పలకరిస్తూ, వారు గీసిన చిత్రాలను చూసి అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శాలిని, నాఫీస్ జహనర, యాస్మిన్, కే. విజయలక్ష్మి, రియాజ్ రహమత్ ఖాన్, దేవేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ రాజ్యం రావాలి.. పేదల బతుకులు మారాలి

- ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- కాంగ్రెస్‌కు మద్దతుగా సీపీఐ..



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్
పేదల బతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుత్బులాపూర్ , గౌరెల్లి బాచారం, బండరావిరాల, చిన్న రావిరాల సద్దుపల్లి , తారమతి పేట, బలిజ గూడ, కవాడి పల్లి తదితర గ్రామాలలో సీపీఐ పార్టీతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, లక్షలాది మంది సాక్షిగా సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఇబ్రహీంపట్నం కన్వీనర్ ముత్యాల యాద్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, జెడ్పిటిసి బింగి దాస్ గౌడ్, జెడ్పిటిసి బింగ్ దాస్ గౌడ్ , వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకుడు చిలుక మధుసూదన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్, బాచారం సర్పంచ్ పారంద సంతోష కిషన్, ఉప సర్పంచ్ ఎం. ప్రభాకర్, కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, మెట్టుపల్లి హరిమిహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్క సంజీవ రెడ్డి, భాస్కరా చారి, భగవాన్ దాస్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్
రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. ఇంద్రారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కో ఆప్షన్ సభ్యులు గుండోజు రఘునందనాచారి, బాలాపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంగటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డిలు అన్నారు. మంగళవారం మహే శ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామంలోని ఇంటీంటీ ప్రచారం నిర్వహించారు. సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బాలాపూర్‌లోని 15వ డివిజన్‌లో గడపగడప ప్రచారం నిర్వహించటం జరుగుతుందన్నారు. మేమంతా మంత్రి సబితమ్మ వెంటే ఉంటామని ఎంతో అభివృద్ధి చేసిందని మళ్లీ గెలిపించుకుంటామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ బాలాపూర్ సీనియర్ నాయకులు అత్తాపూర్ శ్రీనివాస్ రెడ్డి, తిమ్మని గిరీష్, కొప్పుల రాజు, ఉద్యమకారులు బుర్ర ఆనంద్, మురళి జూకంటి సురేష్ కుమార్ బాబు, రితిన్ రెడ్డి, విజయ్, సురేష్, యూత్ లీడర్లు సోషల్ మీడియా కన్వీనర్లు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

అవినీతి పరుల నట్లు బిగిస్తా

-ఎన్నికల ప్రచారంలో ప్రజా ఏక్త పార్టీ అభ్యర్థి బోనాల శ్రీనివాస్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గౌలిగూడలో ఎన్నికల ప్రచారం ప్రజా ఏక్తా పార్టీ గోషామహల్ నియోజకవర్గం అభ్య ర్థి బోనాల శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. దీనిలో భాగంగా మెకానిక్ షాపు వద్ద బైకుకు నట్లు బిగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకపరిధిలోని అవినీతిని అంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రెషర్ కుక్కర్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు.

ఇంటింటికీ గులాబీ దళం

- **ప్రచారంలో కారు జోరు**
- **నియోజకవర్గంలో జోరు పెంచిన కాలేరు వెంకటేశ్**

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేటలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌త్ పాటు కార్పొరేటర్లు బి. పద్మవెంకటరెడ్డి, ఇ. విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పార్టీ నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జీ గంధ్ర మోహన్ రావు, సమన్వయకర్త, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి దుర్గా ప్రసాద్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్తీలలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ లోని మహంకాళి టెంపుల్ బుర్జుగల్లీ, దోభీగల్లీ, పోచమ్మబస్తీ తదితర ప్రాంతాలలో ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు, స్థానికులు మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదలకు ఎంతో ఉపయోగపడ్డాయని అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధిని చేసి చూపిస్తానని చెప్పారు. సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి తమ పార్టీ కార్పొరేటర్లతో కలిసి కృషి చేస్తానన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో బీఆర్ఎస్ కే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్ర మోహన్, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, ఆఫ్రో జపటేల్, , కనివేట నర్సింగ్ రావు, పి.గిరిధర్ గౌడ్, జె. బాల్ రాజ్,



మిర్యాల రవీందర్, శివాజీ యాదవ్, నరహరి, క్రాంతి, పద్మజ ముదిరాజ్, రజిని, నిర్మల, శారద, స్వర్ణ, గణేష్, కె. శ్రీనివాస్, నవీన్ యాదవ్, మహేందర్‌రెడ్డి, సంపత్, యూసు పోద్దీన్, కెంచె మహేష్, అవినాష్ గౌడ్, మిర్యాల శ్రీనివాస్, గోవింద అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

'ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలి

- **దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్**

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీసీల విద్య, ఉద్యోగ అవకాశాలకు గొడ్డలి పెట్టు లాగా ఉన్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెం టనే రద్దు చేయాలని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణ స్వరూప్



మాట్లాడుతూ దేశం, రాష్ట్ర జనాభాలో మెజార్టీ ప్రజలైన బీసీల అవకాశాలను కొల్లగొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో నిజమైన బడుగు బల హీన వర్గం బీసీలకు కేంద్ర, రాష్ట్ర స్థా యిలో తీవ్రంగా అన్యాయం జరుగు తుం దని ఆరోపించారు. బీసీల కుల జనాభా గణన వెం టనే లెక్కించాలని, బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాలన్నారు. అగ్రకుల పేదలు ఈడబ్ల్యూఎస్ రిజర్వే షన్ల ముసుగులో బీసీల అవకాశాలను తన్ను కుపోతు న్నారని విమర్శించారు.ఈ కార్యక్ర మంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, ఎండి. హు స్సేన్ పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులు తీర్చిన వారికే ఓట్లు అడిగే హక్కు

- **డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**

లంబాడీ బస్తీ, విజయపురి కాలనీల్లో మంచి స్పందన

నవతెలంగాణ-ఓయూ

నిరంతరం ప్రజతో మమేకమవుతూ కరోనా మహమ్మారితో ప్రజలు ఇబ్బందులు పడిన రోజు ల్లో కూడా వారిని ఆదుకొనేందుకు కృషి చేశామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల పద్మారావు గౌడ్ అన్నారు.సికింద్రాబాద్ నియో జక వర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా ఆయన మంగళవారం మెట్టుగూడ డివి జన్ పరిధిలో స్థానిక కార్పొరే టర్ రాసూరి సునీతతో కలిసి విస్తృతంగా పర్యటించారు. లంబాడీ బస్తీ, విజయపురి కాలనీ, వైట్ హౌస్, రైల్వే కాలనీ, ఆయిల్ డిపో, మెట్టుగూడ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ పాదయాత్ర నిర్వహించారు. లంబాడీ బస్తీ, విజయపురి కాలనీ



తో పాటు అన్ని బస్తీలు, కాలనీల్లో జనం పద్మారావుకు నీరాజనాలు పలికి ఘనంగా స్వాగతం పలికి ఎన్నికల్లో మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ పేదలకు ఉపకరించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు, ఆసరా పించన్లతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అమలు జరుపుతున్నామని పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా మీకే అవకాశం కల్పిస్తామని పలు బస్తీల ప్రజలు పద్మారావుకు హామీ ఇచ్చారు. మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్‌తో పాటు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి, సీనియర్ నేత సుంకు.రాంచందర్ తో పాటు బీఆర్ ఎస్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాద యాత్రలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీసీ నేత టి.రాజ్‌కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్



బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్ కుమార్ రాష్ట్ర మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం మంత్రి హరీశ్ రావును తన నివా సంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో తెలంగాణ అభివృద్ధి పట్ల సీఎం కేసీఆర్ చిత్తశుద్ధి అసమానమైనదన్నారు. భవిశ్యత్ తెలంగాణ ఎలా ఉండాలన్న దానిపై కేసీఆర్‌కు స్పష్టత ఉందని చెప్పారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వెల్లడించారు. బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా టి రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి వర్గాన్ని అభి వృద్ధి చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి ఆ పార్టీ పట్ల ఆకర్శితున్నయ్యానని తెలిపారు. మంత్రి హరీశ్ నేతృత్వంలో సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని చెప్పారు. మా చేరికకు సహకరించిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

గోల్నాక డివిజన్‌లో ఎన్నికల ప్రచార పాదయాత్ర

- **కృష్ణ యాదవ్‌కు ప్రజలు అడుగడుగున నీరాజనం**

నవతెలంగాణ-అంబర్‌పేట



గడిచిన నాలుగున్నర సం వత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో అంబర్‌పేటలో అభి వృద్ధి కుంటుపడిందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి కృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ లో అం బేద్క ర్ నగర్, దుర్గానగర్, అన్న పూర్ణనగర్, లాల్ బాగ్, వీరన్నగుట్ట , డిమార్ట్, గంగానగర్, కమలా నగర్,తులసి నగర్,లక్ష్మీ నగర్ లంక, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో కృష్ణ యాదవ్ ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహిం చారు.ఈ సందర్భంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని కోరా రు. ప్రజలు కృష్ణ యాదవ్‌కు అడుగడుగున నీరాజనం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా యువకులు పూల వర్షాన్ని కురిపించారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మా ట్లాడుతూ... గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశానని, అదేవిధంగా కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా మరింత అభివృద్ధి చేశారని, మళ్లీ బిజెపికి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మూల రవీందర్ గౌడ్, రాంచందర్,మహమ్మద్ బస్తీ వాసులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలసాధనే మా పార్టీ లక్ష్యం

- **ఇండియా ప్రజా బంధు పార్టీ అధ్యక్షుడు రంజిత్ ఓఫిర్**

నవతెలంగాణ-బంజారాహిల్స్



అంబేద్కర్ ఆశయాలను సాధించడ మే ఇండియా ప్రజాబంధు పార్టీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి స్వామి దాస్ రంజిత్ ఓఫీర్ అన్నారు. ఈ మేరకు మంగ ళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల్లో 34 మంది తమ పార్టీ అభ్యర్థులు బరిలో ఉన్న విద్యార్థులతో కలిసి మాట్లాడారు. అవినీతి రహిత పరిపాలనను అందించడం, బడుగు, బలహీన వర్గాలు, మహిళల మీద దాడు లను అరికట్టేం దుకు తమ పార్టీ అభ్యర్థులను భారీ బడ్జెట్ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ పరిపాలన అందించేందుకు దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే భావస్వరూప్యత ఉన్న పార్టీలతో కలిసి పని చేస్తామన్నారు. ప్రకటించిన 34 మంది అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచిన అనంతరం ప్రతి ఆరు నెలలకు ఆస్తుల వివరాలను ప్రకటించాలన్న నియమావళిని విధించామన్నారు. అక్రమార్జనకు పాల్పడిన వాళ్లను తొలగిస్తామని ఖరాకండిగ తెలిపారు. మహెూన్నతమైన ఆశయంతో ముందు కొస్తున్న తన అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తారని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

ఖైరతాబాద్ ప్రధాన కూడలి లైబ్రరీ చౌరస్తాలో సోమవారం రాత్రి సదర పం డుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరెడ్డి హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఏటా యాదవ సోదరులు ఈ సదర్ పండుగను ఘనంగా నిర్వహిస్తారన్నారు.



నవతెలంగాణ- బంజారాహిల్స్

14

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





నవ తెలంగాణ-చైతన్యపురి

బాలల దినోత్సవాన్ని కొత్తపేటలో మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాలు అధ్యయన సంస్థలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పౌష్టిక ఆహార సంస్థ మాజీ డిప్యూటీ డైరెక్టర్ డా. బి. దినేష్ కుమార్, సి.ఆర్.ఎం. మ్యాప్స్ సిస్టం డైరెక్టర్ రామచంద్ర విష్ణుభట్ల, ఇ. ఎం.ఎస్ . టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ పి.చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. డా. బీ. దినేష్ కుమార్ మాట్లాడుతూ చక్కని శిక్షణ ఇస్తే దివ్యాంగ విద్యార్థులు కూడా జీవితంలో ఉన్నతంగా రాణించే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. పిల్లలో ఉన్న ప్రతిభని గుర్తించి వాటికి సరైన శిక్షణ ఇప్పిస్తే వారు అభివృద్ధి చెందుతారన్నారు. సమాజంలో దివ్యాంగులు వివక్షతకి గురువతున్నారని అలా వివక్షతకి గురి కాకుండా చుడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని చెప్పారు. మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో ఉచితంగా అందిస్తున్న విద్య చికిత్స సదుపాయాలను అవసరం ఉన్నవారు వినియోగించుకోవాలని, సమాజంలో అందరూ చేయూత అందించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానస విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, చికిత్సకులు, మానస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు విక్టోరియా మెమోరియల్ స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి డి .ఇందిరా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. జడ్జ్ మాట్లాడుతూ పిల్లలకు వారి హక్కుల గురించి తెలియజేశారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, ప్రాథమిక హక్కులు, రోడ్డు భద్రత మీద వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేశారు. గెలిచినా విద్యార్థులకు జడ్జీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాద్యాయుడు ప్రభు దాస్, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్, రోడ్ సేఫ్టీ, ఫండమెంటల్ రైట్స్ పై విద్యార్థులకు పోటీలు..

నవతెలంగాణ-హాయత్ నగర్



బాలల దినోత్సవం సందర్భంగా చిల్డ్రన్స్ డే సందర్భంగా హయత్‌నగర్ కోర్ట్ తరపున మంగళవారం జడ్.పి. హెచ్.ఎస్ పెద్ద అంబర్ పేట, జడ్.పి.హెచ్.ఎస్ హయత్ నగర్ లో,14 మెట్రోపాలిటీ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమా ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్, రోడ్ సేఫ్టీ, ఫండమెంటల్ రైట్స్ పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. తదనంతరం గెలు పొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. బార్ ప్రెసిడెంట్ ఈ వేణుగోపాల్,ఎన్ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట్ నారాయణ ఈటెక్నో పాఠశాలలో మంగళ వారం స్పోర్ట్స్ మీట్ బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఆటల పోటీలు వ్యాసరచన పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం హేమంబర్, డీజీఎం గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రోహిణి, వైస్ ప్రిన్సిపాల్ భాగ్య లక్ష్మి బిందు ఏఓ గీత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ గీత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ బాయ్స్ టౌన్ లో..

నవతెలంగాణ-ధూల్ పేట్

పాతబస్తీ జాహనుమా సెయింట్ బాయ్స్ టౌన్ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఆట పాటలతో అలరించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కారు జోరు

నవతెలంగాణ-సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ దుర్గ భవాని నగర్ రోడ్ నెంబర్ 4 పరిధిలోని కార్యకర్తలు సభ్యులు హనుమాన్ ఆలయ డైరెక్టర్ సిహెచ్ యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారంలో కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లకు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు అభ్యర్థించారు. ఎక్కడ నిరుపేదలు లేకుండా చేయడమే సీఎం కేసీఆర్ సంకల్పమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అత్యధిక భారీ మెజార్టీతో దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇందిరమ్మ, శ్రీనివాస్ రెడ్డి, నితీష్ రెడ్డి, మంగ, మహాలక్ష్మి, మమత, శ్రీనివాస్, సువర్ణ, లక్ష్మణ్ గౌడ్, కార్యకర్తలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



సదర్ సమ్మేళనం..

పాల్గొన్న ఉప్పల శ్రీనివాస గుప్తా

నవతెలంగాణ-నాగోల్

దీపావళి పర్వదినం సందర్భంగా యాదవ సోదరుల సంస్కృతిలో భాగంగా సోమవారం రాత్రి నాగోలు డివిజన్ లో నాగోల్ యాదవ సంఘం అధ్యక్షులు చింతల సాయి కిరణ్ ఆధ్వర్యంలో నాగోల్ సదర్ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సదర్ సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త, యాదవ సంఘం నాయకులు చింతల సురేందర్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మేళనం నిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస గుప్తను ఘనంగా స్వాగతించి, శాలువాలతో సత్కరించారు.

నవతెలంగాణ-హాయత్ నగర్

ఎల్.బి నాగర్ నియోజకవర్గం పరిధిలో మన్సూరాబాద్ చౌరస్తా, సాహెబ్ నగర్, హయత్ నగర్‌లో యాదవ సోదరులు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనం కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుదీర్ రెడ్డి పాల్గొన్నారు. దున్నపోతుల విన్యాసాలు, యాదవ సోదరుల ఆటపాటలను ఆస్వాదించారు. వారి ఆత్మీయతకు, సంస్కృతికి చిహ్నామైన ఈ వేడుక వారి కుటుంబాల్లో ఆనందాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



ప్రభుత్వ నిర్లక్ష్యంతో అగ్ని ప్రమాదాలు

- చనిపోయిన వారికి రూ.50లక్షలు ఇవ్వాలి
- అవాజ్ నగర కార్యదర్శి అబ్దుల్ సత్తార్

నవతెలంగాణ-ధూల్ పేట్



ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రమాదాలకు అమాయకులు బలవుతున్నారని అవాజ్ నగర కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అన్నారు. నాంపల్లి బజార్ ఘాట్‌లో జరిగిన ప్రమాదంపై ఆయన మాట్లాడుతూ ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతులు, జాగ్రత్త చర్యలు లేకుండానే కొనసాగిస్తున్నారన్నారు. ఈ దుర్ఘటనలో 9 మంది అమాయకులైన ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలకు పూర్తిగా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నాలుగు అంతస్తుల అపార్ట్మెంట్‌లో ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంటు ఎందుకు లేవని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపమే ఈ దుర్ఘటనకు కారణం కాదా అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఏ రకంగా అనుమతులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్‌లో పేలుడు పదార్థాలు నిల్వ ఉంచడంపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని, పోలీసులే బాధ్యత వహించాలన్నారు. ఇంత మంది అమాయకులైన ప్రాణాలు గాల్లో కలిసిపోయని, ఎంతో మంది గాయాల పాలైన వారున్నారన్నారు. ఈ దుర్ఘటనపై విచారణ జరిపి అపార్ట్మెంట్ యజమాని రమేష్ జైస్వాల్‌ని అరెస్టు చేసి, బాధితులకి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

గోషామహల్‌లో హస్తం విజయం ఖాయం



నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్‌లో హస్తం విజయం ఖాయమని గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత రావు అన్నారు. మంగళవారం గోషామహల్ నియోజక వర్గంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి వృద్ధులను, మహిళలను, ఆటో డ్రైవర్‌లను, మున్సిపల్ కార్మికులు కలిసి పలకరించి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌలిపురలో ప్రచారం..

నవతెలంగాణ - ధూల్ పేట్

గౌలిపురలో యాకుత్ పుర నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సమసుందర్ రెడ్డి డివిజన్ ప్రెసిడెంట్ సిఎం ప్రవీణ్ రాజు ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు. డివిజన్ లోని ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి ప్రచారం చేశారు. యాకుత్ పుర పురలో బీఆర్ఎస్ ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు మరచిపోలేదన్నారు.

సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర పోషిస్తాం

- సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి



నవతెలంగాణ- నాగోల్

భారత కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ గెలుపులో కీలకపాత్రను పోషిస్తామని సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాగోలు డివిజన్‌లోని రాక్ టౌన్ కాలనీలో నూతనంగా ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌ని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 11 డివిజన్‌లో తమ పార్టీ తరపున విస్తృత స్థాయిలో ప్రచారాన్ని కొనసాగిస్తూ మధు యాష్కీ గౌడ్ గెలుపునకు శాయ శక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కో కన్వీనర్ బొడ్డుపల్లి కృష్ణ ,సిపిఐ నాయకులు బాతురాజు, నరసింహ, ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పోలోజు లక్ష్మణాచారి, నాగోల్ , హయత్ నగర్ డివిజన్ల అధ్యక్షులు కందుల సుధాకర్, రామావత్ సక్రు నాయక్, పార్టీ నాయకులు లక్ష్మమ్మ ,పటేల్ వెంకటేష్ లతోపాటు పార్టీ శ్రేణులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

విద్యతో పాటు వినయం ఎంతో ముఖ్యం

▶ ఏజీఎం హేమంబార్



నవ తెలంగాణ-చైతన్యపురి

విద్యతో పాటు వినియం ఎంతో ముఖ్యమని నారాయణ పాఠశాల ఏజీఎం హేమాంబర్ అన్నారు. ఎల్బీనగర్ నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. చాచా నెహ్రూ అని బాలలంతా ప్రేమగా పిలుచుకునే భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు. ఆయనకు పిల్లలంటే మహాఇష్టం. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని చాచా నెహ్రూ అనేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ హరిప్రసాద్, ఏవో రాధా, అకడమిక్ డిన్ నరేష్, విపి సంధ్య శాలిని తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం హయాంలో అభివృద్ధి శూన్యం

▶ అభివృద్ధి గాలికొదిలేసి.. కబ్జాల వృద్ధి

▶ కాంగ్రెస్ అభ్యర్థి, షేక్ అక్బర్



నవతెలంగాణ-ఎల్‌బినగర్ :

మలక్‌పేట్‌లో ఎంఐఎం హయంలో అభివృద్ధిని వదిలేసి కబ్జాలను వృద్ధి చేశారని కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపిం చారు. మంగళవారం ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లోని పాపయ్య బస్తీ, రేస్‌కోర్సురోడ్డు, ఓల్డ్‌మలక్‌పేట్‌లో సీపీఐ మాజీ ఎంపీ అజీజ్‌పాషా తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మీ స్థానిక ఎమ్మెల్యే ఎప్పుడైనా ఇక్కడకు వచ్చారా? మీ సమస్యల గూర్చి తెలుసు కునే ప్రయత్నం చేశారా? అంటూ బస్తీలు కాలనీలలోని ప్రజల ను అడిగి తెలుసుకున్నారు. మా వద్దకు వచ్చిన వారు లేరని స్థానిక ఎమ్మెల్యే ఏనాడు ఇక్కడు వచ్చిన దాఖాలలు లేవంటూ స్థానిక ప్రజలు అక్బర్‌తో ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్ర అనంతరం అక్బర్ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గం లో అభివృద్ధిలేదని, బస్తీలలోని ప్రజలు సమస్యలను ఎదుర్కొం టున్నారన్నారు. కాంగ్రెస్ హయంలో 15 ఏళ్ల క్రితం జరిగిన అభివృద్ధే ఉందని, కొత్తగా ఎంఐఎం అభివృద్ధి ఏమి చేయలేదన్నారు. ఎంఐఎం హయంలో నియోజకవర్గంలో పేద ప్రజలు ఇళ్లు కబ్జా చేయడం, బెదిరింపులు, రౌడీయిజలలో మాత్రం బాగా అభివృద్ధి జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మీ షేక్ అక్బర్‌ను ఆశ్వీరదించాలని ప్రజలను కోరారు. సీపీఐ మాజీ ఎంపీ అజీజ్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారం టీలు ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని పూర్తిగా విశ్వసిస్తూ ఈ సారి మలక్‌పేట్‌లో కాంగ్రెస్‌కు పట్టం కట్టనున్నారన్నారు. మా మిత్ర పక్షంగా కాంగ్రెస్ తర పున ప్రచారం చేస్తున్నామని, మేం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటున్నామన్నా రు. మలక్‌పేట ఎమ్మెల్యే బలాలా ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయసింహ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాధిక, బాబు శ్రీనివాస్, జాఫర్, సీపీఐ నాయకులు శంకర్ నాయక్, మన్నన్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మార్చిన సుధీర్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి

▶ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్



నవతెలంగాణ-ఎల్‌బినగర్ :

ఎల్‌బినగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ఎన్నికల ప్రచార పాదయాత్ర మంగళవారం జోరుగా సాగింది. రాజీవ్ గాంధీ నగర్ మసీదు నుండి శ్రీనివాస కాలనీ, ఆర్టీసీ కాలనీ మీదు గా పాదయాత్ర చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ మాట్లాడుతూ తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి, పార్టీ మారిన వారికీ ఎల్‌బి నగర్‌లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. స్వంత ఆస్తులు పెంచుకోవడం కోసం పార్టీ ఫిరాయింపు చేసిన వారికీ బుద్ధి చెప్పాలన్నారు. పార్టీ ఫిరాయింపుదారుడు సుదీర్ రెడ్డిని ఓడగొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు.

ఈ పాదయాత్రకు అతిథిగా ఏఐసిసి అధికార ప్రతినిధి షమా మహమ్మద్ హాజరయ్యారు. వారు గడప గడపకు తిరుగుతూ మహిళలకు రూ.2500 పెన్షన్, ఉచిత బస్ సౌకర్యం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్, షరీఫ్, టిజేఎస్ నాయకులు పల్లె వినయ్, రంగారెడ్డి, కాంగ్రెస్ మహిళ నాయకులు సుజాత రెడ్డి, రజిని, పుష్పలత గౌడ్, రాణి, శైలజ రెడ్డి యూత్ కాంగ్రెస్ అబ్దుల్ కరీం, చిన్నా గౌడ్, సాయి, విద్యార్థి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం బహదూర్‌పూర మండలంలోని అంధుల ప్రాథమిక పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నెహ్రూ పుట్టినరోజున మనం బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు మీడియంలో బోధనతో పాటు మంచి సౌకర్యాలతో కూడిన హాస్టల్ ఉందని ఆయన చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాల వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

మధుయాష్కీ గెలుపు కోసం చర్చిల్లో ప్రార్ధనలు



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్‌లో మహనైమ్ ఫుల్ గొస్పెల్ చర్చిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీకి మంచి జరగాలని ప్రార్థనలు చేసి తప్పకుండా గెలుస్తారని ఫాదర్ దీవించారు. ఈ సందర్భంగా మధు యాష్కీ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులలో స్థానిక ప్రజాప్రతినిధిలు అన్యాయం చేశారని, ఇన్ని సమస్యలుండగా సుధీర్ రెడ్డి అభివృద్ధి అంటున్నాడంటే అవన్నీ అబద్ధాలేన్నారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని ఇది సోనియమ్మ మాట అని సెలవిచ్చారు.


గెలిపించండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ శ్రీ షిరిడి సాయిబాబా కమ్యూనిటీ హాల్‌లో ఎల్బీ నగర్ నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి, బి యన్ రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు వాటిల్లినా ఆ సమస్య పరిష్కారం దిశగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. మీ అమూల్యమైన ఓటును బీజేపీకి వేసి తనను గెలిపించాలని, మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు కోంతం కిషోర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు,పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య గౌడ్, కాలనీ అధ్యక్షులు పి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిషన్ రావు, ట్రెజరర్ ప్రసాద, సహాయ కార్యదర్శి జంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు చౌదరి బుచ్చయ్య, ఆంజనేయులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్రిముఖ పార్టీలలో చేరికల జోరు







నవతెలంగాణ-సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలు సమాన బల బలాలతో ప్రచారాలు జోరుగా ముందుకు సాగుతున్నాయి. మూడు పార్టీలలో ప్రతిరోజు వలసల పర్వం పెరిగిపోతుంది. బీజేపీ నుండి కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ రోజు పార్టీలలో చేరికల జోరుతో అభ్యర్థులు బీజీబీజీ అవుతున్నారు. మూడు ప్రధాన పార్టీలలో చేరికలు పెరిగిపోవడంతో పర కాల గడ్డపై ఎవరు గెలుస్తారో ఎవరికీ పట్టం దక్కుతుందో అనే ఆలోచనలో మూడు పార్టీల క్యాడర్ సముచిత ఆలోచనలో పడుతున్నారు. భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అక్బర్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తీగల అంజిత్ రెడ్డి, ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తూ ఉం టే మరో కరు మలక్ పేట్ నియోజకవర్గం పదేళ్ల పాలన లో వందేళ్ల అభివృద్ధి చేయడం జరిగిందని ఎంఐఎం పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాల అంటు న్నారు. అవ కాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలుపుతూ ప్రచారాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. ప్రచారాల జోరుతో పల్లె లన్నీ పండుగ వాతావరణం నెలకొంటున్నాయి.

తెలంగాణ రాష్ట్రం మొత్తం సార్వత్రిక ఎన్నికలలో మలక్ పేట్ గడ్డపై ఎవరు గెలుస్తారనేది వేచి చూడాల్సింది.

కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను సాగనంపాలి

కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో ఉన్న జల్‌పల్లిలోని శ్రీరాం కాలనీలో రంగారెడ్డి జిల్లా వివర్స్ సెల్ అధ్యక్షులు రవి కుమార్, జల్‌పల్లిలో 16వ వార్డు ఇంచార్జీ యంజాల శ్రీనివాస్, పహడి షరీఫ్‌లో మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ అబ్దుల్లాల ఆధ్వర్యంలో రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించి కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి హ్యాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మండి పడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక రావటానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 15 2023 | www.navatelangana.com

ప్రతిపక్షాలవి చిల్లర రాజకీయాలు : కేపీ. వివేకానంద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్, బీజేపీ పార్టీలవి చిల్లర రాజకీయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆరోపించారు. మంగళవారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ లాస్ట్ బస్టాప్ వద్ద మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్వి కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది మహిళలు, యువకులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ల సమీక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, గత 75 ఏళ్ల ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎందుకు చేయలేకపోయాయో ప్రజలకు తెలియజేయాలన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రమేష్, అడ్డు ఖాన్, గణేష్, నితిన్, అశోక్, నాగరాజు, పరమేష్, శ్రీకాంత్, ఆదిత్య, సాయి, దినేష్, అక్షయ్ సింగ్, రాము, కృష్ణ, సాగర్, రాకేష్, రవి ఉన్నారు .ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు ఉన్నారు.

మేరు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక నగర్ డివిజన్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో మేరు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు విచ్చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా మేరు సంఘంకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు సందర్భంగా మేరు సంగం సభ్యుల తో పాటు కాలనికి చెందిన యువకులు సుమారు100 పార్టీలో జాయినింగ్ అవడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, మెరు సంఘం సభ్యులు పోల్కం శ్రీనివాస్, రాయగిరి శ్రీనివాస్, సంఘ వీరప్ప, మడిశెట్టి గిరిధర్, టైలర్ షాప్ అసోసియేషన్ సభ్యులు అలం బాలాజీ, వెంకటేష్, బాల్ రాజ్ , సైదులు, మల్లికార్జున్, రాధాకృష్ణ, నాయకులు పిట్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు పంజా శ్రీనివాస్ యాదవ్, నరసింహ గౌడ్, సానాది శంకర్, కీర్తి గణేష్, పిట్టల నాగరాజు, అగమయ్య, బాలరాజు యాదవ్, ఆశ, తదితరులు పాల్గొన్నారు,

కార్మిక నాయకుడికి ఘన సన్మానం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

డా రెడ్డిలా బోరేటరీస్ (లక్షయ్ లైఫ్ సెన్స్) జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఫేస్ - 3 లక్షయ్ సైన్స్ కంపెనీలో వరుసగా 6 అగ్రిమెంట్లు రికార్డు స్థాయిలో చేసిన కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, స్వర్ణ కంకణం సన్మాన గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్‌కు కార్మికులందరూ కలిసి కంపెనీ ముందు రూ.12 వేలు భారీ అగ్రిమెంట్ చేసినందుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి రూ.12 వేలు వేతనంతో పాటు అదనపు అలవెన్స్‌లు ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేశానని ముద్దాపురం మదన్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల సెక్రటరీలు, కార్మిక నాయకులు సాయి గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ ,రాంబాబు , అశోక్ గౌడ్, టీఎస్ఐఐసీ కాలనీ యూనియన్ ప్రెసిడెంట్ సురేష్ బాబు, కళావతి నగర్ బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్ ,డాక్టర్స్ రెడ్డి ల్యాబ్ జనరల్ సెక్రెటరీ రంగారావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు అన్నదానం ప్రారంభం



నవతెలంగాణ - జగద్గిరిగుట్ట

కార్తీకమాసం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుమ్ నగర్ లోని శివ సీతారామాంజనేయ దేవస్థానంలో కార్పొరేటర్ కొలుకుల జగన్ (గురుస్వామి) ఆధ్వర్యంలో 41 రోజుల పాటు శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం ఈరోజు మంగళవారం మొదటి రోజు సందర్భంగా కార్పొరేటర్ సోదరుడు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా శివస్వాములకు అన్నదాన కార్యక్రమాలు తమ నేతృత్వంలోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేటి బాలలే రేపటి పౌరులు

బాపూజీ పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి బాలలే రేపటి బావిభారత పౌరులని బాపూజీ హై స్కూల్ చైర్మన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం (దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి)బాలల దినోత్సవం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట వెంకటేశ్వర నగర్ లో గల బాపూజీ పాఠశాల క్యాంపస్ లో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆయన మట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన పెంచుకోవాలని అప్పుడే సమాజం లో మంచి గుర్తింపు వస్తుందన్నారు. భావిత రాలకు దిక్సూచి నేటి విద్యార్థులే నన్నారు. అనంతరం చిన్నారి విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషాధారణలతో పాటు వారు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



19న శెట్టిబలిజ కార్తీక మాస వనభోజన మహోత్సవాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కార్తీక మాసం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19న ఆదివారం" కార్తీక మాస ఐకమత్యపు భోజన మహోత్సవ" కార్యక్రమం కుత్బుల్లాపూర్ సర్కిల్ సమీపంలోని, హెచ్ఎంటి కాలనీలో గల హరిహర కళ్యాణమండపం (శ్రీవారి ఆలయం) వద్ద నిర్వహిస్తున్నట్లు వై.ఎఫ్.సి.ఏ జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళ వారం గాజులరామారం డివిజన్ మల్లారెడ్డినగర్ లోని ఆయన కార్యాల యంలో శెట్టిబలిజ కులస్తులు, సంఘ పెద్దలు, నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాల శెట్టిబలిజ కులస్తులు ఈ వనభోజన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాలనీవాసుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాలనీవాసుల సహకారంతోనే విజయనగర్ కాలనీలో అభివృద్ధి సాధ్యమవుతుందని సంక్షేమ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రియాజ్, ఉపాధ్యక్షులు బాలు నేతలు అన్నారు. దీపావళి పర్వదినం పురస్కరించు కొని మంగళవారం సుమారు 500 మంది కాలనీవాసులకు ఇంటింటికి వెళ్లి స్వీట్ బాక్సులు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీలో ప్రతి ఒక్కరూ సోదరభావంతో ఉంటారని తెలిపారు.

స్వామి వివేకానంద స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్, సూరారం కాలనీలోని" స్వామి వివేకానంద స్కూల్ " లో భారత తొలి ప్రధాని దిగవంత జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. స్వామి వివేకానంద స్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి , గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్‌లో



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 129 సూరారం డివిజన్ పరిధిలోని సూరారం విశ్వకర్మ కాలనీలోగల " స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్ "లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ అరుణ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని చెప్పారు.

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో..



బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరి నియోజకవర్గం బీజేపీ139వ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వరలక్ష్మి బీఆర్‌ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఇన్‌చార్జ్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు యామిని కుమార్, ఆకారం సాయి, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మి బీఆర్ ఎస్ ముఖ్య నాయకులు జీకే హనుమంతరావు, ఆకుల నర్సింగరావుని కలిసి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచింది అని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి

- డాక్టర్ కృష్ణారెడ్డి తాడూరి
- అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం
- మధుమేహం ఆహారంపై కిమ్స్ కొండాపూర్‌లో అవగాహన
- గర్భిణులకు మిల్లెట్ డైట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వ్యాధికి తగిన నియంత్రణమైన ఆహార నియయాలు పాటిస్తే ఆ వ్యాధి అదుపులోకి వస్తుంది అని కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్‌కు చెందిన ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కృష్ణారెడ్డి తాడూరి అన్నారు. అంతర్జాతీయ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని కిమ్స్ హాస్పిటల్ కొండాపూర్‌లో మిల్లెట్ ఫెస్ట్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో భాగంగా వయసుతో తేడా లేకుండా మధుమేహ వ్యాధి అందరికీ సోకుతుందన్నారు. ఈ వ్యాధిని టైప్-1, టైప్-2గా విభజిస్తారని తెలిపారు. ఈ వ్యాధి ఎక్కువ కావడంలో శరీరంలో అనేక అవయవాలపై ప్రభావం చూపుతుందన్నారు. ముఖ్యంగా కిడ్నీలు, గుండెపై కీలక ప్రభావం పడుతుందని, దీని వల్ల కిడ్నీల పనితీరు దెబ్బతింటుందని, పాదాల మీద పుండ్లుగా ఏర్పడి మానకుండా తీవ్ర ఇబ్బంది పెడుతాయని, దీని వల్ల కొంత మందిలో మోకాలి వరకు కూడా కాలును తొలగించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. షుగర్ లెవల్స్ పెరగడం వల్ల గుండెకు రక్తప్రసరణ మార్పులు వచ్చి గుండెపోటు వచ్చి, ఒకానొక సందర్భంలో మరణాలు కూడా సంభవించవచ్చన్నారు.

మిల్లెట్ ఫెస్ట్ ప్రదర్శన ప్రారంభం

అనంతరం కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫెస్ట్ ప్రదర్శనను ప్రారంభించారు. హాస్పిటల్‌కి వచ్చిన రోగులు, వారి బంధువులకు చక్కెర వ్యాధిపై న్యూట్రిషనిస్ట్ ప్రియదర్శిని అవగాహన కల్పించారు. చక్కె వ్యాధి వచ్చిన వారు ఎలాంటి ఆహారాలు తీసుకోవాలి, ఎలాంటి పండ్లు తీసుకోవాలని అనే సూచించారు. ఎలాంటి డైట్ తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని తెలియజేశారు. హాస్పిటల్‌లో ప్రసవానికి వచ్చే గర్భిణులకు మిల్లెట్ డైట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమ ంలో జనరల్ ఫిజిషయన్ డాక్టర్ హారతి బల్లారి, వైద్యులు, పాల్గొన్నారు.

ఇంటింటికి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 30వ డివిజన్ స్ప్రింగ్స్ వ్యాలీ, ఎస్ఆర్ఎస్ కేఎన్ఆర్ గ్రీన్ వ్యాలీలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, నాయకులు కోలన్ సునీల్‌రెడ్డి, నగేష్‌చారి,30వ డివిజన్ ఏనుగుల రాజ్ శేఖర్ రెడ్డి, రాము యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ బలపర్చిన బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానందను రాబోయే ఎన్నికలో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

కేపీ.వివేకానందను భారీ మెజార్టీతో గెలిపిస్తాం



- ఎన్.పీ.ఆర్.డీ సభ్యులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఎన్.పీ.ఆర్.డి. (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక) మేడ్చల్ జిల్లా నాయకులు జంగిటి మల్లేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మగ్దూంనగర్‌లోని కార్పొరేటర్ కొలుకుల జగన్ కార్యాలయం వద్ద ఎన్.పీ.ఆర్.డీ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి తమ సంపూర్ణ మద్దతు కుత్బుల్లాపూర్ అభ్యర్థి కేపీ. వివేకానంద్‌కు అందజేస్తామని ఆయన సమక్షంలో తెలిపారు. వికలాంగులకు సంబంధించి కమ్యూనిటీటీహాల్‌తో పాటు తమ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ కే.జగన్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అంజూరాణి, ఆదర్శ్, ఆనంద్, బాలరాజ్, అనంతరెడ్డి, ఎమ్.రాజు, టి. శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజా సంక్షేమానికి కృషి చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ ఓక్షిత ఎన్ క్లేవ్ లోని బీజేఆర్ అపార్ట్‌మెంట్‌లో స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజల సహాయ సహకారాలతో మౌలిక వసతులు కల్పించామన్నారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సుపరిపాలన అందించే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెఆర్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఎస్.రామ సుబ్బారెడ్డి, ఈ. రామ సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రమణలతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రషీద్ బేగ్, కమలాకర్, సింగారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల కోఆర్డినేటర్‌గా రామాగౌడ్



నవతెలంగాణ-దుండిగల్

జూబ్లీహిల్స్ ఎన్నికల కోఆర్డినేటర్‌గా కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నేత రామాగౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియమించారు. సందర్భంగా రామాగౌడ్ జూబ్లీహిల్స్‌లో అభ్యర్థి అజారుద్దీన్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. కుత్బుల్లాపూర్ కొలను హనుమంత్‌రెడ్డి గెలుపు ఖాయమైందన్నారు. ఈ అవకాశం కల్పించిన రేవంత్ రెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు మల్లు రవి, టిపిసిసి సెక్రెటరీ సూరజ్ తివారికి కృతజ్ఞతలు తెలిపారు.

గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్‌లో ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో వారి మిత్రమండలి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో 1000 మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారి సమస్యలు అన్నింటినీ పరిష్కరిస్తానన్నారు.6 గ్యారెంటీలను వివరించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, విశాల్ గౌడ్ ,బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మైసిగారి శ్రీనివాస్, కుమార్ యాదవ్, సాదు యాదవ్ , బొంగునూరి కిశోర్ రెడ్డి, నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్‌లో..

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వెంకట్రాయనగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్, టీడీపీ పార్టీల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు.



మాధవరం కృష్ణారావు గెలుపునకు ప్రచారం



నవతెలంగాణ -కేపీహెచ్‌బీ

బీఆర్ఎస్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించడానికి ఈ జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం వికలాంగుల కాలనీ, అంబేడ్కర్ నగర్‌లలో కార్పొరేటర్ శ్రీమతి పగుడాల శిరీష బాబురావు, డివిజన్ అధ్యక్షులు సీహెచ్ ప్రభాకర్ గౌడ్ ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తొమ్మిది ఏండ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద , అరుణ యాదగిరి, టి.ఆనంద్, కళ్యాణ్, యాదుల్, బీఆర్ఎస్ నాయకులు, కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన మధుయాష్కీ గౌడ్



నవ తెలంగాణ- నాగోల్

ఎల్బీ నగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్‌లో రాక్‌టౌన్‌హిల్స్‌లో మంగళ వారం కాంగ్రెస్ ప్రచార కార్యాల యాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌ఛార్జి జక్కి డ్డి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వజ్జీ ప్రకాష్‌గౌడ్, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మంజులరెడ్డిలతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

సమస్యను పక్కదారి పట్టించడానికే మోడీ ప్రకటన

- **ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి**



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎస్సీ ఉప కులాలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదనీ ఎస్సీ వర్గీ కరణ పై ప్రధాని మోడీ 'కమిటీ' ప్రకటన సమస్యను పక్కదారి పట్టిం చడానికేననీ ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్య క్షులు బైరి వెంకటేశం మోచి అన్నారు.ఈ మేరకు మంగళవారం సోమా జిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సమావేశంలో ఉపకులాల పోరాట సమితితో కలిసి హక్కుల డిక్లరేషన్ పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకర ణపై ఎస్సీ ఉపకులాల డిక్లరేషన్ అమలు చేసి 57 ఉప కులాలన్నిటిని కేటగిరీలో చేర్చాలనీ డిమాండ్ చేశారు. రిజర్వేషన్లలో సమాన వాటా మా జాతుల హక్కు, మేమెంతో మాకు అంత ఉపకులాల సమస్యలు పరిష్కరి ంచకపోతే త్వరలో 'ఎస్సీ 57 ఉపకులాల విశ్వరూప మహా సభ నిర్వహి స్తామన్నారు. హైదరాబాద్‌లో జరిగిన "మాదిగల విశ్వరూప మహాసభ" లో ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణపై మరో కమిటీ వేస్తామని ప్రక టించడాన్ని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నమని, వర్గీకరణలో ఉపకులాలకు అన్యాయం చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఉపకులాలను ఏకం చేసి విశ్వరూప మహాసభను ఏర్పాటుచేసి బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశంచి హెచ్చరించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో రెండు కులాలే తమ ఉపకులాల ఫలాలను అనుభవి స్తున్నాయని ఆర్డిఓ ద్వారా కాకుండా ఎమ్మార్వో ద్వారానే కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలని దళిత బంధు నామినేటెడ్ పోస్టులు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



నియోజకవర్గ లోని అన్ని డివిజన్ పరిధిలో యాదవ సోదరులు సదర పండుగ ఖైరతాబాద్ వినాయకుడు లైబ్రరీ చౌరస్తాలో ఉత్సవాలు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పాటు అనం తరం అన్ని పండుగలకు ప్రత్యేక గుర్తింపు, సంస్కృతలకు, సాంప్రదాయాలకు ప్రత్యేకతా అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని దేనిని తెలిపారు.

నవతెలంగాణ- బంజారాహిల్స్

శ్రీశైలం యాదవ్‌ను కలిసిన బీజేపీ కేంద్ర మంత్రి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా యూసు ఫ్‌గూడా, శ్రీకృష్ణనగర్‌లో బీజేపీ కేంద్రమంత్రి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ప్రచారంలో భాగంగా యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ లోని చిన్న శ్రీశైలం యాదవ్ సీనియర్ రాజకీయ నాయకుడు తనకు చిరకాల మిత్రుడు, చిన్న శ్రీశైలం యాదవ్ ఇంటికి వెళ్లి మర్యా దపూ ర్వకంగా కలిశారు. వారితోపాటు డాక్టర్ గౌతమ్‌రావు, జూటూరు కీర్తిరెడ్డి కనకరాజు, తది తరులు పాల్గొన్నారు. చిన్న శ్రీశైలం యాదవ్ కిషన్ రెడ్డికి మెమెంటో,బొకేతో సన్మానించారు.

చిన్నారులకు బాలల దినోత్సవాన్ని చిరస్మరణీయంగా మలిచిన పారడైజ్ బిర్యానీ



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్‌లోని 'మంచికలలు' ఆర్గనైజ ేషన్‌లో అనాథలు, బీద వర్గాలకు చెందిన చిన్నా రులతో బాలల దినోత్స వాన్ని జరుపుకోవడం ద్వారా బాలల దినోత్సవాన్ని పారడైజ్ బిర్యానీ ప్రత్యేకంగా మలిచిందని. ప్యారడైజ్ బిర్యానీ 48 మంది పిల్లలకు బిర్యానీ అండ్ కుకీలను అందించిందని ప్యారడైజ్ నిర్వహకులు తెలి పారు. మంగళవారం ఆనం దోత్సాహాలతో ఈ విందును స్వీకరించిన ఈ చిన్నారుల వికసి ంచిన మోములు ప్రతి ఒక్కరినీ హత్తుకున్నాయ న్నారు. హైదరాబాదీ బిర్యానీ కేవలం ఆరోగ్యం రుచికరమైనది మాత్రమే కాదని, వాస్తవానికి ప్రజలను ఏకతాటి పైకి తీసుకురావటం ఒక ప్రత్యేకతపై స్నేహాన్ని పం చుకోవడంకు నిద ర్శంగానూ నిలుస్తుందని తెలియజేశారు. సీఈ ఓ గౌతమ్ గుప్తా మాట్లాడుతూ మేము ఈ అం దమైన పిల్లల ముఖాల్లో చిరునవ్వులు నింపాల ని కోరు కున్నామని, వీరు కూడా గొప్ప విందు, సరదా సమయాలకు అర్హులు. ఆహారం ద్వారా ప్రజల ను ఏకం చేసే పేరు, ప్యారడైజ్ బిర్యానీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధార్థ్ అరోరా, దినేష్ విజయవర్గియే- చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రహమత్ నగర్ కార్పొరేట్ సీయన్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మ శంకర్‌నగర్ ఎస్‌పీఆర్ హిల్స్ శ్రీరామనగర్ డివిజన్‌లో పలువురు యువకులు మహిళలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్ నాయక త్వాన్ని బలపరుస్తూ అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. అనంతరం వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

-నవతెలంగాణ- జూబ్లీహిల్స్

శ్రీశైల మల్లికార్జున స్వామి వారి కల్యాణం

నవతెలంగాణ-ముషీరాబాద్

భక్తి టీవీ కోటి దీపోత్సవ మహా కార్యక్రమం మొదటిరోజు అశేష జనవాహిని మధ్య మొదలైంది విశేషంగా మొదటిరోజు శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండి తులు అనంతరం హంసవాహనంపై స్వామి అమ్మవార్లు ను ఊరేగిం చారు. దీపోత్సవంలో శ్రీ శ్రీ జగద్గురు శ్రీ శివరాత్రి దేశి కేంద్ర మహాస్వామి (సుత్తూరు) ,అనుగ్రహ భాషణం నిర్వహించారు. బ్రహ్మశ్రీ డాక్టర్ బాచం పల్లి సంతోష్ కుమార్ శాస్త్రి విశేష ప్రవచనం తో భక్తులలో భక్తిభావాన్ని వెల్లు వెత్తినచారు.వేదికపై కాశీ స్పటిక లింగానికి సహస్ర కలశాభిషేకం కోటిలింగ మల్లెల అర్చన భక్తుల తో స్వయంగా చేయించారు.

